- ✵ ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.పి.) వర్ధిల్లాలి !
- ✵ నూతన ప్రజాసైన్యం (ఎన్.పి.ఏ.) వర్ధిల్లాలి !
- ✵ జాతీయ ప్రజాస్వామిక సంఘటన (ఎన్.డి.ఎఫ్.) వర్ధిల్లాలి !
- ✵ ఒప్లాన్ బయనిహాన్ నశించాలి !
- ✵ ఫిలిప్పైన్స్ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి !
- ✵ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి !
- ✵ సామ్రాజ్యవాదం నశించాలి !
- ✵ ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి !
- ✵ కార్మికవర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి !

ఫిలిపినో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న యుద్ధం

"ఒప్లాన్ బయనిహాన్"ను వ్యతిరేకించండి !

విజయపథంలో పురోగమిస్తున్న ఫిలిపినో విప్లవోద్యమానికి జేజేలు !

**2013 ఏప్రిల్ 22 నుండి 28 వరకు**

**ఫిలిపినో విప్లవానికి సంఘీభావ వారాన్ని పాటించండి !**




కేంద్రకమిటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ





## నూతన ప్రజా సైన్యం



**'ఒప్లాన్ బయనిహాన్'ను వ్యతిరేకించండి! ఫిలిప్పైన్స్ విప్లవోద్యమానికి మద్దతుగా భారతదేశ వ్యాప్తంగా సంఘీభావ ఉద్యమాన్ని నిర్మించండి!**

అమెరికా సామ్రాజ్యవాదుల, బడా దళారీ బూర్జువా, బడా భూస్వామ్య వర్గ దోపిడి ప్రయోజనాల రక్షణ కోసం ఫిలిపినో ప్రజలపై హత్యలు-అత్యాచారాలు-అరెస్టులు- చిత్రహింసలు-నిర్వాసితుల్ని చేయడం ద్వారా బీభత్సం సృష్టిస్తున్న విప్లవ ప్రతీఘాతుక 'ఒప్లాన్ బయనిహాన్'ను వ్యతిరేకించండి! ఫిలిప్పైన్స్‌లోని అమెరికా మిలిటరీ బేసులన్నిటినీ ఎత్తివేయాలని డిమాండ్ చేయండి! అమెరికా మద్దతుతో తొత్తు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న ఈ యుద్ధాన్ని తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేయండి! ప్రజలపై సైన్యం, పోలీసు, పారా మిలటరీ దాడులను నిలిపివేయాలనీ, వీటిని ఉద్యమ ప్రాంతాల నుండి వెనక్కు తీసుకెళ్లాలని డిమాండ్ చేయండి! ఫిలిప్పైన్స్ జైళ్లలో ఉన్న రాజకీయ ఖైదీలనందరినీ తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేయండి! దేశాన్ని సామ్రాజ్యవాదులకు, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదులకు, బహుళ జాతి కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న బెనిగ్నో అక్వినో ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా సాగుతున్న ఫిలిపినో విప్లవానికి మద్దతు తెలియజేయండి! ఫిలిప్పైన్స్‌లో సాగుతున్న బహుముఖ అణచివేత దాడిని సభలు, సమావేశాలు, క్యాంపెయిన్లు, పోస్టర్లు, కరపత్రాలు, సెమినార్లు, వీధి మీటింగులు, గ్రూపు మీటింగులు తదితర రూపాలతో విశాల ప్రజారాశులలో ఎండగట్టండి! 'ఒప్లాన్ బయనిహాన్' ఎంతటి క్రూరమైనది అయినా, అది తప్పక ఓడిపోయి తీరుతుందని ఫిలిపినో ప్రజల విప్లవ చరిత్ర, ప్రపంచ ప్రజల విప్లవోద్యమ చరిత్ర చాటిచెబుతున్నాయి. అంతిమంగా సామ్రాజ్యవాదులు, అభివృద్ధినిరోధకులు ఓడించబడతారు. ప్రజలే విజేతలుగా నిలుస్తారు.

**ఫిలిప్పైన్స్ విప్లవ ప్రజలారా!**

సి.పి.ఐ.(మావోయిస్టు) నాయకత్వంలో పురోగమిస్తున్న భారతదేశ విప్లవోద్యమం, యావత్తు విప్లవ ప్రజానీకం మీకు తమ దృఢమైన మద్దతునూ, విప్లవ సౌహార్ద్రతనూ తెలియజేస్తున్నారు. భారత, ఫిలిప్పైన్ విప్లవోద్యమాలు పరస్పర సహాయసహకారాలతో, తాము నిర్దేశించుకున్న లక్ష్యాల వైపు అనన్య త్యాగాలతో విజయవంతంగా పురోగమిస్తున్నాయి. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో ఒక భాగంగా భారతదేశంలో మా పార్టీ-సి.పి.ఐ.(మావోయిస్టు) నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి ఎటువంటి త్యాగాలకైనా వెరవకుండా మొక్కవోని దీక్షతో పురోగమించడం ద్వారా, ఫిలిపినో విప్లవోద్యమానికి అన్ని విధాలుగా కదనరంగంలో దృఢమైన సహ కంబాటెంట్‌గా నిలవడం ద్వారా ఫిలిప్పైన్ నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికి కార్మికవర్గ అంతర్జాతీయతతో మావంతు పాత్రను నిర్వహిస్తామని వాగ్దానం చేస్తున్నాం. ఫిలిపినో ప్రజలు అజేయులు. ప్రపంచ పీడిత ప్రజానీకం మీ వెంట ఉంది. పురోగమించండి !

సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో విడదీయరాని భాగం అయ్యింది. మానవహక్కుల రక్షణకు, వ్యవసాయ సంస్కరణలకై ప్రజాస్వామ్య ఉద్యమ పురోగమనానికి, జాతి స్వయం నిర్ణయాధికార హక్కులకై ప్రజలు తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. ఇటీవల సురిగావో, బటువాన్‌లలోని భారీ మైనింగ్ కంపెనీలపై, సుమిటామో ప్లాంటేషన్‌పై విజయవంతమైన ఎన్‌పిఏ దాడులు దేశవ్యాప్తంగా ప్రజలను, విప్లవ శక్తులను ఉత్తేజపరిచాయి.

ఫ్యాక్టరీలలో కార్మికులు, పట్టణ పేదలు, గ్రామీణ సముదాయాలు, స్కూలు విద్యార్థులు పెద్దయెత్తున రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు సాగిస్తున్నారు. పెట్టుబడిదారీ దోపిడి, రాజ్య అణచివేతలను కార్మికులు సమ్మెలు, ఇతర రూపాలలో ప్రతిఘటిస్తున్నారు. రైతులు భూముల ఆక్రమణ, నిరసన ప్రదర్శనలు, పెద్దయెత్తున విజ్ఞాపన పత్రాల సమర్పణ, వీధి పోరాటాలతో పాటు సాయుధ చర్యలలో పాల్గొంటున్నారు. భూస్వామ్య, అర్ధభూస్వామ్య దోపిడిని, భూకబ్జాలను, ఫాసిస్టు అత్యాచారాలను ప్రతిఘటిస్తున్నారు.

బెనిగ్నో అక్వినో ప్రభుత్వ అత్యాచారాలను పట్టణ పేద ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. క్విజాన్ నగరంలో పట్టణ పేదల ఐక్యసంఘటన అయిన 'సెప్టెంబర్ 26 ఉద్యమం' అక్కడి ప్రజలకు నాయకత్వం వహిస్తోంది. కడవే ఛైర్‌పర్సన్ జోసీ లోపెజ్ వంటి తమ నాయకులను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులను ప్రజలు ముఖాముఖీ ప్రతిఘటించి తరిమికొడుతున్నారు. క్విజాన్ నగరంలో జిల్లా వ్యాపార కేంద్ర నిర్మాణం కోసం పేద ప్రజల కాలనీలను నేలమట్టం చేయడానికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనకు దిగడంతో ఇళ్లను తొలగించే కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయక తప్పలేదు. బస్తీలను ఖాళీ చేయించడాన్నీ, వివిధ ప్రజావ్యతిరేక నిర్మాణాల కోసం దూరప్రాంతాలకు పట్టణ పేదల్ని తరలించడాన్నీ నిరసిస్తూ నగరాల్లో ప్రజలు బారికేడ్లు నిర్మించుకొని పోలీసు బలగాలతో తలపడుతున్నారు.



ఈ విధంగా ఫిలిపినో ప్రజలు పట్టణాల్లో, గ్రామాల్లో, ఫ్యాక్టరీల్లో, మురికివాడల్లో, విద్యాలయాల్లో, కార్యాలయాల్లో మిలిటెంట్‌గానూ, మరోవైపు సాయుధంగానూ పోరాడుతూ ప్రపంచ పీడిత ప్రజానీకానికి ఉత్తేజంగా, ప్రేరణగా నిలుస్తున్నారు.



## ఫిలిపినో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న యుద్ధం

## "ఒప్లాన్ బయనిహాన్"ను వ్యతిరేకించండి !

## విజయపథంలో పురోగమిస్తున్న ఫిలిపినో విప్లవోద్యమానికి జేజేలు !

## 2013 ఏప్రిల్ 22 నుండి 28 వరకు

## ఫిలిపినో విప్లవానికి సంఘీభావ వారాన్ని పాటించండి !

*(ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పురోగమిస్తున్న విప్లవాన్ని నిర్మూలించే లక్ష్యంతో అమెరికా తొత్తు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న ఫాసిస్టు యుద్ధం 'ఒప్లాన్ బయనిహాన్'ను నూతన ప్రజాసైన్యం, ప్రజలు వీరోచితంగా తిప్పికొడుతున్నారు. 'ఒప్లాన్ బయనిహాన్'కు వ్యతిరేకంగా, ఫిలిపినో విప్లవానికి మద్దతుగా భారతదేశ వ్యాప్తంగా సంఘీభావ వారాన్ని పాటించే సందర్భాన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ ఫిలిపినో విప్లవోద్యమాన్ని సంక్షిప్తంగా పరిచయం చేసేందుకు ఈ పుస్తకాన్ని* విడుదల చేస్తోంది. 26-12-2012)*

ఫిలిప్పైన్స్ దేశం ఆగ్నేయాసియాలో 3 లక్షల చ.కి.మీ. వైశాల్యం, సుమారు తొమ్మిదిన్నర కోట్ల జనాభాతో కూడిన ఒక చిన్న దేశం. ఇది అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ. 7,100 దీవుల సముదాయాన్ని కలిగి, పరిపాలనా పరంగా రీజియన్లు, ప్రావిన్సులు, అధీకృత నగరాలు, నగరాలు, మున్సిపాలిటీలు, బారియోలుగా విభజించబడి ఉంది. ఫిలిపినో ప్రజలు భాషాపరంగా, భౌగోళికంగా, మతపరంగా విడిపోయి ఉన్నారు. ఇక్కడ క్రిస్టియన్, ముస్లిం మతాలు ప్రధానమైనవి. క్రిస్టియన్ ఫిలిపినో ప్రజలు దేశంలో అత్యధిక సంఖ్యలో ఉండడం వల్ల అన్ని విధాలా సమాజంలో ఆధిపత్యంలో ఉన్నారు. ముస్లిం ఫిలిపినో ప్రజలను మోరోలని, మోరో ముస్లిములని పిలుస్తారు. పెద్ద జాతీయ, భాషాపరమైన మైనారిటీ గ్రూపులుగా ఇలొకనాలు (Ilocanas), ఇబనాగ్‌లు (Ibanags), కపంపంగాన్లు (Kapampangans), టగలాగులు (Tagalogs), బికొలానోలు (Bicolanos), సెబువానోలు (Cebuanos), వరేలు (Waray), హిలిగేనాన్‌లు (Hiligaynons), తౌసోగ్‌లు (Tausogs), మారనావ్‌లు (Maranaws) ఉన్నారు. ఫిలిపినో ప్రజలు గొప్ప సాంస్కృతిక వారసత్వం

* ఈ పుస్తకంలోని సమాచారమంతా ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ అధికారిక డాక్యుమెంట్లు, పత్రికల నుండి సేకరించినది. ఏవైనా తెలియని పదాలు లేదా అనువాదపు సమస్యలుంటే ఫిలిప్పైన్ మూల ప్రతులను రిఫర్ చేయాల్సిందిగా కోరుతున్నాం.

గలవారు. విదేశీ దురాక్రమణలకు, వలస పాలనకు వ్యతిరేకంగా నిలకడగా నిరంతరాయంగా పోరాడిన ఉజ్వలమైన చరిత్ర, వీరోచిత త్యాగసాంప్రదాయాలు కలిగిన ప్రజలు. ఫిలిప్పైన్స్ దేశం స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన వివిధ రకాల వనరులు గల సమృద్ధ దేశం. కోట్లాది శ్రమజీవులు ఆ దేశం ఒక సంపన్న, సార్వభౌమ, స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశంగా ఎదగడానికి గట్టి పునాదిగా ఉన్నారు. ఆ దేశ కార్మిక, కర్షకులు సామ్రాజ్యవాదుల, తొత్తు పాలకుల దోపిడీ, పీడనలు అంతమొందించి సామాజికాభివృద్ధిని సాధించే ప్రధాన వనరుగా ఉన్నారు.

ఒక శతాబ్దం క్రితమే ఫిలిప్పైన్స్ దేశం ప్రత్యక్షంగా అమెరికా సామ్రాజ్యవాద దోపిడి పీడనల కిందికి నెట్టివేయబడింది. ఫలితంగా ఫిలిప్పైన్స్ సమాజం అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థగా మారి గిడసబారిపోయింది. ఫిలిపినో ప్రజలు వ్యవసాయం మీద అతి ఎక్కువగా ఆధారపడే స్థితి వచ్చింది. దున్నేందుకు రైతులకు భూమి లేదు. అక్కడ నిజమైన భూసంస్కరణలు అమలు కాలేదు.

మౌలిక లోహాలు, మౌలిక రసాయనాలు, మూల సరుకుల్ని ఉత్పత్తి చేసే పరిశ్రమల అభివృద్ధికి ఎటువంటి మౌలిక సదుపాయాలు, అవకాశాలు లేకపోవడంతో దేశంలో పారిశ్రామిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో అక్కడ కొన్ని తేలికపాటి ఉత్పత్తి, నిర్మాణం, ప్రజా ఉపయోగం, గనులకు చెందిన పరిశ్రమలు మాత్రమే, అదీ సామ్రాజ్యవాద మార్కెట్‌పై ఆధారపడి అభివృద్ధి చెందాయి. ముడి సరుకుల ఎగుమతి ద్వారా, విదేశీ రుణాల ద్వారా వచ్చిన విదేశీ మారక ద్రవ్యంతో తిరిగి సామ్రాజ్యవాదుల నుండే యంత్ర పరికరాలు, పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇలా అది సామ్రాజ్యవాద దేశాల పరిశ్రమలకు ముడిసరుకులు ఉత్పత్తి చేసే దేశంగా మిగిలిపోయింది. సామ్రాజ్యవాదులు, వీరి ప్రాపకంలో పుట్టిపెరిగిన  దళారీ బూర్జువా వర్గం, బడా భూస్వామ్య వర్గం కలిసి జాతీయ బూర్జువా వర్గాన్ని ఎదగనివ్వలేదు. ఫలితంగా దేశంలో పెట్టుబడిదారీ అభివృద్ధి నిలిచిపోయింది.

క్రమంగా అమెరికా అదనపు పెట్టుబడి ఫిలిప్పైన్స్‌లోకి వచ్చి పడింది. అమెరికాతో అసమాన మారకం వల్ల దాని వాణిజ్య లోటు తీవ్రస్థాయికి చేరింది. దీనిని పూడ్చుకోవడానికి అది మరిన్ని విదేశీ రుణాలు తీసుకోక తప్పలేదు. ఇలా అమెరికా సామ్రాజ్యవాదులు ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా సూపర్ లాభాలు, పరోక్ష పెట్టుబడుల ద్వారా, రుణాల ద్వారా ఎక్కువ వడ్డీ రేట్లు పిండుకున్నారు.

ప్రపంచీకరణ ఫలితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణంతోనూ, ఐఎంఎఫ్ షరతులతో కూడిన విధానాల మూలంగానూ దేశ సార్వభౌమాధికారం నీటి మూటగా మారిపోయింది. విదేశీ రుణం తీర్చే పేరుతో విదేశీ పెట్టుబడికి అనుకూలమైన 'ఆర్థిక సంస్కరణలు' తీవ్రతరమయ్యాయి. ఇలా ఫిలిప్పైన్స్ మునుపెన్నడూ లేనివిధంగా అమెరికా సామ్రాజ్యవాదుల, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, బహుళ జాతి సంస్థల కబంధ హస్తాలలో ఇరుక్కుపోవడంతో, అమెరికా నిర్దేశిత నయా ఉదారవాద విధానాలతో తొత్తు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం అన్ని రకాల వినియోగ సరకులను, ప్రత్యేకించి



సి.పి.పి. చాలా కాలంగా మోరో ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును గౌరవిస్తోంది, మద్దతునిస్తోంది. ఈ రెండు ఉద్యమాలు పరస్పరం తోడ్పడుతున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదానికి, అభివృద్ధి నిరోధక మనీలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సి.పి.పి. తప్పనిసరిగా వారితో ఐక్యసంఘటనను కొనసాగిస్తున్నది.

## ఒప్లాన్ బయనిహాన్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్రతరమవుతున్న ప్రజా ప్రతిఘటన, ఎన్‌పిఏ ఎత్తుగడల ఎదురుదాడులు

ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ఎంత వేగంగా ప్రజావ్యతిరేకమైనదిగా, జాతివ్యతిరేకమైనదిగా, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదిగా, అవినీతికరమైనదిగా, క్రూరమైనదిగా బహిర్గతమైపోతోందో, అంతే వేగంగా విప్లవోద్యమ శక్తి పెంపొందుతోంది. నింగినంటుతున్న చమురు, ఆహారం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు రానున్న రాజకీయ తుఫానును సూచిస్తున్నాయి. అవినీతి సమస్య బెనిగ్నో అక్వినో ప్రభుత్వానికి మరో ఉచ్చులా మారనుంది. అవినీతి, మానవహక్కుల ఉల్లంఘన కేసులపై అర్రోయోను విచారించి, జైలులో బంధించడంలో బెనిగ్నో అక్వినో వైఫల్యాన్ని ప్రశ్నించడమే కాక, ఎడువార్డో కో-జ్వాంకో, లుసియో టాన్‌ల వంటి వారి ఆర్థిక నేరాలను, 2010లో బెనిగ్నో అక్వినో ఎన్నికల క్యాంపెయిన్‌కు డబ్బు సంచులు అందించిన ఇతర ఘరానా దాతలను చూసీచూడనట్లుగా వదిలివేయడం, వారికి అనుకూలంగా వ్యవహరించడాలను ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. బెనిగ్నో అక్వినో, అతని ముఠా సంపూర్ణంగా బహిర్గతం కావడానికి ఇంకా ఎంతో కాలం పట్టదు. ఇటీవల వివిధ కుంభకోణాలు బహిర్గతం కావడంతో బెనిగ్నో అక్వినో అవినీతి వ్యతిరేక ముసుగు వేగంగా తొలగిపోతోంది.




ఎన్‌పిఏ దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో చిన్న, మధ్య, పెద్ద రకం ఎత్తుగడల ఎదురుదాడులను నిర్వహించి బెనిగ్నో అక్వినో సాయుధ బలగాలను బెంబేలెత్తిస్తోంది. పెద్దయెత్తున అది నిర్వహిస్తున్న చికాకుపరిచే చర్యలే ప్రభుత్వ సైన్యానికి ఒక గండంగా మారిపోయాయి. లక్షలాది ప్రజల క్రియాశీల భాగస్వామ్యంతో ఈ వీరోచిత ప్రతిఘటన రోజు రోజుకూ విస్తృత ప్రజాయుద్ధ రూపం తీసుకుంటోంది.

ఫిలిప్పైన్స్ సైన్యం బహుళజాతి కంపెనీల, బడా దళారీ బూర్జువాల, భూస్వాముల చేతిలో దేశ ప్రజలను అణచివేసే ప్రధాన సాధనంగా మారిపోవటంతో సైనికీకరణ వ్యతిరేక ఉద్యమం

అనేక వేలుగా పెంచాలి. అది వ్యూహాత్మక ప్రతిష్టంబనలోకి అభివృద్ధి చెందేందుకు 25,000 రైఫిళ్లను సమకూర్చుకునే లక్ష్యాన్ని కలిగి ఉండాలి.

వ్యూహాత్మక ఆత్మరక్షణ నుంచి వ్యూహాత్మక ప్రతిష్టంబనకు ఒకటి లేదా రెండు పంచవర్ష ప్రణాళికలలోగా పురోగమించేలా ఎన్‌పిఏ తన పోరాట సామర్థ్యాన్ని ఉన్నతంగా పెంపొందించుకోవాలి. ఎత్తుగడల ఎదురుదాడుల్ని తీవ్రతరం చేయాలి. సత్వర ఫలితాలనిచ్చే యుద్ధాలు సాగించాలి. ఏదేని ప్లాటూన్ లేదా కంపెనీ ఉనికికి ప్రమాదం కలిగే నిర్ణయాత్మకమైన సమరాల్ని నివారించాలి. గెలుస్తామనుకున్న సమరాలనే సాగించాలి. కేంద్రీకరణ, వికేంద్రీకరణ, బలగాలను షిఫ్ట్ చేయడం అనే ఎత్తుగడలను ఉపయోగించడంలో పట్టువిడుపు కలిగి ఉండాలి. శత్రువును మోసగించేందుకు, మాస్‌వర్క్ నిర్వహించేందుకు ఎన్.పి.ఏ. బలగాలను వికేంద్రీకరించాలి. బలాధిక్యత గల శత్రుదాడిని నివారించేందుకు అనుకూలమైన సమయాన్ని లేదా అనుకూలమైన పొజిషన్‌ను సంపాదించేందుకు అది బలగాలను ఒకచోటు నుండి మరోచోటుకు తరలించాలి. ప్రస్తుతం ఉన్న 110 గెరిల్లా ఫ్రంట్లను అభివృద్ధి చేస్తూ అన్నింటినీ లేదా ఎక్కువ వాటిని కంపెనీ ఫ్రంట్లుగా ఎదిగిస్తూ, నూతన గెరిల్లా ఫ్రంట్లను నిర్మాణం చేయాలి. రానున్న ఐదేళ్లలో గెరిల్లా ఫ్రంట్ల సంఖ్య కనీసం 180కి చేరుకోవాలి. పక్క పక్కనున్న గెరిల్లా ఫ్రంట్లు సంయుక్తంగా చర్యలు చేస్తూ విశాలమైన యుద్ధరంగాన్ని రూపొందించాలి. తద్వారా విశాలమైన కమాండ్‌ను, కో–ఆర్డినేషన్‌ను, పరస్పర మద్దతును, విన్యాసాలను సాధించాలి. ఇది దాడికి, ఆత్మరక్షణకు, గెరిల్లా యుద్ధం మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు, రీజినల్ బలగాల నుంచి స్థానిక గెరిల్లా బలగాలు, ప్రజా మిలీషియా వరకూ పూర్తిస్థాయి ఎన్‌పిఏ బలగాల వ్యవస్థ నిర్మాణాన్ని పెంపొందించేందుకు మరిన్ని మంచి అవకాశాలు కలిగిస్తుంది.

రాబోవు ఐదేళ్లలో అన్ని గ్రామీణ జిల్లాలలో ఉద్యమాన్ని విస్తరించాలి. సాయుధ విప్లవోద్యమాన్ని వ్యవసాయ విప్లవంతో, విప్లవ బేస్ ఏరియాల నిర్మాణంతో సమైక్యం చేయాలి. రైతాంగం తమ భూమి సమస్యను కనీస, గరిష్ట భూసంస్కరణల కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారానే ప్రజాయుద్ధంలో చేరతారు, మద్దతు నిస్తారు.

ఐక్యసంఘటనా కృషి ద్వారా మిత్ర బలగాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలపడం ద్వారా వాటిని ఉపయోగించుకొని పార్టీ, ఎన్.పి.ఏ. మరింత పెరిగి విస్తరిస్తాయి. అయితే ఐక్యసంఘటనా కృషిలో పార్టీ స్వాతంత్ర్యాన్ని, చొరవను కలిగి ఉండాలి. ప్రజా ఉద్యమాన్ని విప్లవ మార్గం నుంచి తప్పుదారి పట్టించడానికి అభివృద్ధి నిరోధకులు చేసే ప్రయత్నాల పట్ల జాగరూకతను కలిగి ఉండాలి. కార్మిక, కర్షక ప్రజారాశుల మైత్రిని పునాదిగా చేసుకొని ప్రజాఉద్యమాన్ని బలోపేతం చేయాలి. ఈ పునాది వర్గాలతో పట్టణ పెటీబూర్జువా వర్గాన్ని మమేకం చేస్తూ ప్రగతిశీల శక్తుల కూటమి నిర్మాణం చేయాలి. తర్వాత, ఈ ప్రగతిశీల శక్తులతో జాతీయ బూర్జువా వర్గాన్ని కలుపుతూ దేశభక్తియుత కూటమిని ఏర్పర్చాలి.



విలాస వస్తువులను అమ్ముకునేందుకు వారికి తలుపులు బార్లా తెరచింది. దీంతో సాంప్రదాయిక ఎగుమతులు మరింతగా దెబ్బతినిపోయి స్థానిక పరిశ్రమలు ఆర్థికంగా గిలగిల లాడుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ముడి సరకులు, అర్ధఉత్పాదిత సరకుల ఎగుమతులపై ఆధారపడి ఉండడం ప్రజలకు సంకటంగా మారింది.

దేశ సార్వభౌమాధికారాన్ని, భౌగోళిక సమగ్రతను తాకట్టు పెడుతూ, నియంత మార్కోస్ పతనంతో ఎత్తివేసిన క్లార్క్, పంపంగా, సుబిక్, జాంబెల్స్ (Clark, Pampanga, Subic, Zambles)లలోని అమెరికా సైనిక బేస్‌లను తిరిగి ఉపయోగించుకునేందుకు, అక్కడ దాని యుద్ధనౌకలను, సుబిక్ వద్ద అమెరికా సబ్‌మెరైన్‌ను మోహరించేందుకు, దక్షిణ చైనా సముద్రంపై అమెరికా గూఢచార విమానాలు ఎగిరేందుకు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం అనుమతించింది. ఫిలిప్పైన్స్‌లో అమెరికా గూఢచర్య కార్యకలాపాలు పెరుగుతున్నాయి. న్యూయార్క్ పోలీసు, ఫిలిప్పైన్స్ పోలీసు మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం దేశంలో అమెరికా జోక్యాన్ని మరింత పెంచుతున్నది. ఫిలిప్పైన్స్ గత తొత్తు ప్రభుత్వాలలాగే నేడు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు నెరవేర్చడం కోసం ప్రజలపై తీవ్రమైన హింసకు పాల్పడడం వల్ల అది వారి నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది.

దేశంలో నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతోంది. నేడు అది 24 శాతానికి చేరుకుంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల కారణంగా కార్మికుల వేతనాలు దిగజారిపోతున్నాయి. కార్మికులు, ముఖ్యంగా మహిళలు పెద్దసంఖ్యలో పని కోసం విదేశాలకు వలసపోతుండడంతో కారు చౌకగా శ్రమ ఎగుమతి పెరిగింది. అక్కడ వారు మరింత తీవ్రమైన దోపిడికి గురవుతున్నారు. అక్కడి దుర్భరమైన పని పరిస్థితుల వల్లనూ, అత్యాచారాలకు బలి కావడం వల్లనూ రోజుకు 5 గురు కార్మికుల శవాలు స్వదేశానికి చేరుతున్నాయి. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించేందుకై కార్మికుల హక్కులపై దాడి, సంక్షేమ పథకాలపై ప్రభుత్వ ఖర్చులో కోత పెరిగిపోతున్నాయి. పన్ను రాయితీలు, కాంట్రాక్టులకు, వ్యాపారానికి, అన్ని రకాల పెట్టుబడులకు ఉన్న అడ్డంకులను తొలగించడం, ప్రైవేటీకరణ, సట్టా వ్యాపారం, నిబంధనల ఎత్తివేత (డీరెగ్యులరైజేషన్), ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేయడం (డీనేషనలైజేషన్) ద్వారా సామ్రాజ్యవాద గుత్తసంస్థలకు, దేశ గుత్త పెట్టుబడిదారులకు దోచుకునేందుకు, వేగంగా లాభాలు సంపాదించుకునేందుకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నారు.

ప్రభుత్వ సంస్కరణలతో నానాటికీ వ్యవసాయ భూమి విదేశీ కార్పొరేషన్ల, బడా దళారీ నిరంకుశ బూర్జువాల, బడా భూస్వాముల చేతిలోకి పోతున్నది. పేద రైతుల, మైనారిటీ జాతుల నుండి భూమిని గుంజుకునేందుకు సైనిక, పోలీసు అణచివేత క్యాంపెయిన్లు కొనసాగుతున్నాయి. స్వచ్ఛందంగా భూమిని అమ్మడం అనే పథకం ద్వారా బడా భూస్వాములు దేశ సంపత్తిని దోచుకుంటున్నారు. వ్యవసాయంలో అధిక కౌలు రేట్లు, పెరిగే వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు, నిత్యావసర

వస్తువుల ధరల పెరుగుదలతో రైతాంగం బతుకులు దుర్భరమయ్యాయి.

జాతీయ మైనారిటీలకు స్వయంప్రతిపత్తి అంటూనే ప్రధానమైన రాజకీయ, ఆర్థిక, సైనిక మొదలైన రంగాలలో వారికి అధికారాలు లేకుండా చేసింది. వారి వారసత్వ భూములను, ఆస్తులను విదేశీ కార్పొరేషన్లు యథేచ్ఛగా దోచుకుంటున్నాయి.

ప్రకృతి వనరులను ఏ అడ్డూ ఆపూ లేకుండా కొల్లగొట్టడం కొనసాగుతోంది. ఎగుమతి కోసం లాగింగ్ (కలప వ్యాపారం), మితిమీరిన చేపల వేట, ఓపెన్‌కాస్టింగ్ ద్వారా పర్యావరణానికి శాశ్వతంగా నష్టం జరుగుతోంది.

అన్ని వర్గాల పీడిత ప్రజల జీవన పరిస్థితులు, పని పరిస్థితులు దిగజారడంతో సామాజిక అసమానత పెరిగిపోవడం, ఉపాధి అవకాశాలు తరిగిపోవడంతో వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సామాజిక అశాంతి విస్తరిస్తూ తీవ్రతరమవుతోంది. రోజు రోజుకూ తీవ్రతరమవుతున్న ఆర్థిక, సామాజిక సంక్షోభానికి బెనిగ్నో అక్వినో ప్రభుత్వం వద్ద ఎటువంటి పరిష్కారమూ లేదు.

అభివృద్ధి నిరోధక పాలకవర్గాల నడుమ కూడా వైరుధ్యాలు హింసాత్మక రూపాల్లో బద్దలవుతున్నాయి. పాలకవర్గాలు పోటీ పడే వివిధ ముఠాలను (ఫ్యాక్షన్లు), ప్రైవేట్ సాయుధ గ్రూపులను, అభివృద్ధి నిరోధక సైన్యం, పోలీసు, పారామిలటరీ బలగాలలో స్వంత రాజకీయ–నేరపూరిత ముఠాలను కలిగి ఉన్నాయి.

సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసే ఫిలిప్పైన్స్ అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ దీర్ఘకాలిక ఆర్థిక సంక్షోభంలో కూరుకొనిపోయి వినాశనం వైపుగా సాగుతుండడంతో దేశంలో మౌలిక వైరుధ్యాలు పదునెక్కుతున్నాయి. ప్రపంచ పెట్టుబడిదారీ సంక్షోభం ఫిలిప్పైన్స్‌పై ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ప్రభావాన్ని వేస్తోంది. 2010 నుంచి దాని ఆర్థిక పెరుగుదల రేటు బాగా పడిపోయింది. ఈ సంక్షోభం దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, నైతిక దిగజారుదుతనాన్ని, అవినీతిని బహిర్గతం చేస్తోంది. సామ్రాజ్యవాదానికి పాలకవర్గాల ఏజెంట్‌గిరి నానాటికీ బయటపడిపోతోంది. బెనిగ్నో అక్వినో ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి కుక్కలాగా సేవ చేస్తోంది.

ఫిలిప్పైన్స్ సామాజిక, ఆర్థిక వ్యవస్థను విశ్లేషించిన ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు ముగ్గురు ప్రధాన శత్రువులైన సామ్రాజ్యవాదం, బడా భూస్వామ్య వర్గం, బడా దళారీ బూర్జువా వర్గాలను నాశనం గావించి దేశాన్ని విముక్తి చేయాలంటే కార్మికవర్గ నాయకత్వంలో, కార్మిక–కర్షక మైత్రి పునాదిపై, వ్యవసాయ విప్లవం ఇరుసుగా సాగే నూతన ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం అని నిర్ధారించింది. తద్వారానే దోపిడీ ఉత్పత్తి సంబంధాలు తొలగి దేశం అభివృద్ధి చెందగలదని స్పష్టంగా ప్రకటించింది.



గ్రామీణ ప్రాంతంలో రాజ్యాధికార అంగాల నిర్మాణ కృషిలోకి పంపాలి. నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయాలతో ప్రజల్ని మేల్కొల్పాలి. దోపిడి పాలన పట్ల ప్రజలలో ఉన్న కసిని సంఘటిత విప్లవ బలంగా మార్చాలి. దాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలి. దేశభక్త, ప్రగతిశీల ప్రజా సంఘాలను విస్తరించాలి. వాటిని మిలిటెంట్ సంఘాలుగా తర్ఫీదు చేయాలి. ప్రజల జీవితాల్ని ప్రభావితం చేసే తీవ్రమైన సమస్యలను చేపట్టేందుకు, ప్రజల మిలిటెన్సీని పెంపొందించేందుకు, దోపిడి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని వచ్చేందుకు పట్టణ ప్రజా ఉద్యమ బలాన్ని పెంపొందించి పురోగమింపజేయాలి. ఇక్కడ ప్రజా ఉద్యమాన్ని అభివృద్ధి చేసేందుకు అనుకూల పరిస్థితికి కొదవలేదు. హఠాత్తుగా పెరుగుతున్న చమురు ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, గ్రామీణ పేదరికం, నిరుద్యోగం పెరిగి పోవడం; దున్నేందుకు భూమి, ఉండేందుకు ఇళ్లు లేకపోవడం; విస్తరిస్తున్న వ్యాధులు, సంక్షేమ సేవలలో తీవ్రమైన కోత మొదలైనవన్నీ ప్రజలను వేధించే తీవ్రమైన సమస్యలు. వీటికి వ్యతిరేకంగా ప్రజల్ని మేల్కొల్పి వారిని రాజకీయ పోరాటాలలోకి సమీకరించాలి. పట్టణాల్లో ప్రజా ఉద్యమాలు ఇప్పటికీ చట్టబద్ధంగా ఆత్మరక్షణ చేసుకుంటూ పనిచేస్తున్నాయి కనుక, చిన్న, ఒంటరి, రెచ్చగొట్టే చర్యలకు దిగకుండా విశాల ప్రజారాశులను పోరాటాలలోకి దించడం వాటి లక్ష్యంగా ఉండాలి. ఫిలిపినో ప్రజలకు అపార పోరాట అనుభవం ఉంది. బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ప్రజా నిరసన ప్రదర్శనలపై దాడి చేస్తే, వాటిని అణచివేయ ప్రయత్నిస్తే, ఫిలిప్పైన్స్ చరిత్రలో జరిగినట్లుగా, నేడు వివిధ దేశాలలో జరుగుతున్నట్లుగా ప్రజలు పెద్దయెత్తున తిరుగుబాటు చేస్తారు. పట్టణాలలో బలమైన చట్టబద్ధ ప్రజాస్వామిక ఉద్యమం లేనిపక్షంలో శత్రువు తన బలగాలను పెద్దయెత్తున ప్రజలకు, విప్లవ బలగాలకు వ్యతిరేకంగా గెరిల్లా ఫ్రంటులలో మోహరిస్తాడు.

నూతన ప్రజా సైన్యం ప్రజలను మేల్కొల్పే, సమీకరించే, సంఘటితం చేసే పార్టీ ప్రధాన నిర్మాణ రూపంగా పనిచేస్తుంది. అది సమర్థవంతంగా మాస్‌వర్క్ నిర్వహించాలి. రాజ్యాధికార అంగాల నిర్మాణాలను, ప్రజా సంఘాలను, స్థానికంగా మిలీషియాను, ప్రజాసంఘాలలో ఆత్మరక్షణా యూనిట్లనూ స్థాపించాలి. అయితే ప్రజలను ఆర్గనైజ్ చేసే బాధ్యతను క్రమంగా స్థానిక పార్టీ బ్రాంచీలకు, ప్రజా సంఘాలకు అప్పగిస్తూండాలి. తద్వారా ప్రజాసైన్యం యూనిట్లు అనుకున్న పీరియడ్లలో రాజకీయ–సైనిక శిక్షణపై, కంబాట్ కర్తవ్యాలపై మరింతగా కేంద్రీకరించగలుగుతాయి.

నిరంతరం విస్తరించే, లోతుగా పెంపొందే ప్రజాపునాదిపై ఆధారపడి తీవ్రంగా, విస్తృతంగా గెరిల్లా యుద్ధాన్ని నిర్వహించడం ప్రజాసైన్యం పంథాగా ఉండాలి. ప్రతి ఎన్‌పిఏ యూనిట్ నిర్దిష్ట పీరియడ్లలో కంబాట్ డ్యూటీలో, మాస్‌వర్క్‌లో, ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గోవాలి. కంబాట్ డ్యూటీలో ఉన్నప్పుడు ఎన్‌పిఏ యూనిట్లు శత్రు యూనిట్లను తుడిచిపెట్టడానికి అవకాశాలను సృష్టించుకోవాలి లేదా వెతికిపట్టుకోవాలి. ఎన్‌పిఏ యూనిట్లు ఆయుధాలను స్వాధీనం చేసుకునేందుకు అవిశ్రాంతంగా ఎత్తుగడల దాడులు నిర్వహించాలి. వేలాదిగా ఉన్న ఎర్రపోరాట యోధుల సంఖ్య




శాంతి–అభివృద్ధి పేరుతో దేశాన్ని సైనిక శిబిరంగా మార్చివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సామ్రాజ్యవాదుల, ప్రత్యేకించి అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను కాపాడే విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

ప్రజల జాతీయ, సామాజిక విముక్తిని అడ్డుకుంటూ సాయుధ విప్లవోద్యమాన్ని ధ్వంసం గావించే విప్లవ ప్రతీఘాతుక యుద్ధం 'ఒప్లాన్ బయనిహాన్'ని దెబ్బతీసి, ఓడించాలనే కృతనిశ్చయంతో పనిచేస్తున్నాయి.

## ఒప్లాన్ బయనిహాన్‌ని ప్రతిఘటిస్తూ ఉన్నత లక్ష్యసాధన వైపు పురోగమిస్తున్న ఫిలిప్పినో విప్లవోద్యమం

2011 నుంచి సిపిపి దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో ప్రారంభదశ అయిన వ్యూహాత్మక ఆత్మరక్షణా దశను పరిపూర్తి చేసుకొని, మధ్య దశ అయిన వ్యూహాత్మక ప్రతిష్టంబనలోకి పురోగమించే లక్ష్యాన్ని నిర్దేశించుకొని కృషి చేస్తోంది. దేశ, ప్రపంచ పరిస్థితులు ఇందుకు అనుకూలంగా ఉన్నాయి. ఇందుకోసం సరియైన పంథాను పార్టీ రూపొందించింది. జాతీయ విముక్తి, ప్రజాస్వామ్యాల కోసం ప్రజల ఆకాంక్షలను నిజం చేసేందుకై ప్రజాయుద్ధాన్ని సాగిస్తూ ఒక దశ నుంచి మరో దశకు దానిని పురోగమింపజేయాలని పార్టీ కేడర్లకు, ప్రజలకు అది పిలుపు నిచ్చింది.

వ్యూహాత్మక ప్రతిష్టంబన దశకు చేరుకునేందుకు పార్టీ 5 యేళ్ల కార్యక్రమాన్ని నిర్దిష్టంగా రూపొందించుకుంది. ఈ విప్లవ లక్ష్య సాధనకు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయటం ఒక్కటే మార్గమనేది స్పష్టం. అది తన లక్ష్యాన్ని చేరుకునేందుకు రాజకీయంగా ఈ కింది కర్తవ్యాలను సాధించేందుకు కృషి చేస్తోంది : సైద్ధాంతికంగా, రాజకీయంగా, నిర్మాణపరంగా పార్టీని సంసిద్ధం చేయాలి. అది నూతన ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వస్తూ, ప్రస్తుత దశ నుంచి నూతన దశకు ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ఒక క్రమంలో పార్టీ, ఎన్‌పిఏ, ఎన్‌డిఎఫ్‌పి, అన్ని ఇతర ప్రజా విప్లవ శక్తులు తమ శక్తిని పెంచుకొని, సామర్థ్యాన్ని పెంపొందించుకొని గొప్ప కర్తవ్యాలను నిర్వహిస్తూ, గొప్ప విజయాలను సాధించాలి. రానున్న ఐదేళ్లలో నేడున్న పార్టీ సభ్యత్వాన్ని కొన్ని పదుల వేల సంఖ్య నుంచి కనీసం 2,50,000కు పెంచాలి. ఈ టార్గెట్‌ను చేరుకోవడానికి పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలి. పార్టీ సభ్యులైన కార్మికులను, విద్యావంతులైన యువతను వీలైనంత ఎక్కువ మందిని ప్రజాసైన్యంలోకి, మాస్‌వర్క్‌లోకి, పార్టీ బ్రాంచీల, ప్రజాసంఘాల నిర్మాణ కృషిలోకి,



## ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ పుట్టుక – అభివృద్ధి

18వ శతాబ్దంలో స్పానిష్ దురాక్రమణకు, వలస పాలనకు వ్యతిరేకంగా ఫిలిపినో ప్రజలు వందలాది సాయుధ తిరుగుబాట్లు చేశారు. ప్రజల తీవ్ర ప్రతిఘటన వల్ల స్పానియార్డులు మొత్తం ద్వీప సముదాయాన్ని ఎన్నడూ అదుపులోకి తీసుకోలేకపోయారు. నిజానికి మిండనావో, కోర్డిల్లెరాస్ ప్రాంతాలలో ప్రధాన భూభాగాన్ని రక్షించుకోవడంలో ప్రజలు విజయం సాధించారు.

1896లో కటిపునాస్ నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామిక విప్లవం మొదలైంది. దీనిని ఆసియాలో కెల్లా విజయవంతమైన మొదటి వలస వ్యతిరేక పోరాటం అంటారు. అయితే 1899లో అమెరికా దురాక్రమణతో ఫిలిపినో ప్రజల జాతీయ స్వేచ్ఛ హరించుకుపోయింది. అమెరికా మహా సైనిక శక్తికి వ్యతిరేకంగా ఫిలిపినో కార్మిక, కర్షక శ్రామిక ప్రజలు వీరోచితంగా పోరాడారు. 1896 విప్లవంలో స్థానిక దోపిడి వర్గాలకు ప్రాతినిధ్యం వహించిన మురాతత్వ, నకిలీ ఇలస్ట్రాడో నాయకత్వం నూతన (అమెరికా) వలసవాదులకు లొంగిపోయి సామ్రాజ్యవాద ఏజెంటుగా మారిపోయింది.

1930ల ప్రారంభంలో హక్‌బలహప్స్ (ఫిలిపినో రైతాంగం) భూస్వామ్య వ్యతిరేక తిరుగుబాటు నుంచి ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సిపిపి) ఆవిర్భవించింది. ఇదే 'హక్ తిరుగుబాటు'గా ప్రసిద్ధి చెందింది. కమ్యూనిస్టు పార్టీ కార్మిక, రైతాంగ సంఘాలను స్థాపించి ఉద్యమానికి నాయకత్వం వహించింది. పార్టీ ఏర్పడిన కొద్ది నెలలకే అమెరికా సామ్రాజ్యవాదులు, వారి తొత్తు ప్రభుత్వం పార్టీని, దాని నాయకత్వాన నడిచే కార్మిక, రైతాంగ సంస్థలను నిషేధించారు. ప్రజా నాయకులను నిర్బంధించారు. అయినా ప్రజా ప్రతిఘటన తగ్గలేదు. 1932లో ఫిలిప్పైన్స్ సోషలిస్టు పార్టీ (ఎస్‌పిపి) ఆవిర్భావంతో రైతాంగ ఉద్యమానికి నూతన శక్తి లభించింది. 1939లో సిపిపి, ఎస్‌పిపిలు ఒకే పార్టీగా విలీనమయ్యాయి.

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫిలిప్పైన్స్‌పై జపాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా జపాన్ వ్యతిరేక ప్రజా సైన్యానికి (హక్‌బో నగ్ బయాన్ లబాన్ సా హపన్ లేదా హక్‌బలహప్) సిపిపి నాయకత్వం వహించింది. యుద్ధంలో ఓటమి పాలుకావడంతో ఫిలిప్పైన్స్ నుంచి జపాన్ తిరోగమించగా, అమెరికా సామ్రాజ్యవాదుల కనుసన్నలలో 1946 జూలై 4న బూటకపు స్వాతంత్ర్యం ఫలితంగా నామమాత్ర ఫిలిప్పైన్స్ రిపబ్లిక్ ఏర్పడింది. 1950లో విలీన పార్టీ నాయకత్వంలో హక్ (రైతాంగ) గెరిల్లా సైన్యం సాయుధ పోరాటాన్ని ఆరంభించింది. 1950 ఆగస్టులో హక్ గెరిల్లా యూనిట్లు మధ్య లూజాన్ ద్వీపంలోని 11 పట్టణాలపై దాడి చేసి పెద్దయెత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఒక పక్కన తూర్పు యూరప్‌లో, చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం, ఆగ్నేయాసియా దేశాలలో విప్లవ పోరాటాలు మిన్నంటడంతో భీతిల్లిన అమెరికా సామ్రాజ్యవాదం 'కమ్యూనిస్టు బూచి'ని రూపుమాపేందుకు రంగంలోకి దిగింది. ఫిలిప్పైన్స్‌లో పెంపొందుతున్న

కమ్యూనిస్టు హక్ తిరుగుబాటును రూపుమాపడం కోసం అక్కడి తొత్తు ప్రభుత్వానికి అది సైనిక సహాయాన్ని పెద్దయెత్తున అందించింది. 15 వేల మందితో కూడిన గెరిల్లా సైన్యం తీవ్రస్థాయిలో సాగిస్తున్న హక్ తిరుగుబాటును అణచడం కోసం అమెరికా సామ్రాజ్యవాదుల తొలి తొత్తు అధ్యక్షుడు రోక్జాస్ రైతాంగ గెరిల్లా సైన్యాన్ని, ప్రజా సంఘాలను నిషేధించి గెరిల్లాలపై దాడులకు దిగాడు. తదనంతరం అధ్యక్షుడు అయిన క్విరినో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ వ్యతిరేక గెరిల్లా యుద్ధంలో కమాండర్‌గా రాణించిన రామన్ మగసేసేను రక్షణ శాఖ మంత్రిగా (తర్వాత అధ్యక్షుడయ్యాడు) నియమించగా, ఇతను హక్ తిరుగుబాటును అణచివేయడంలో పరమ ఫాసిస్టు పాత్ర నిర్వహించాడు. ఇతగాడు బూటకపు భూసంస్కరణలతో హక్ తిరుగుబాటును పక్కదారి పట్టించాలని చూశాడు. అమెరికా పెంటగన్, సిఐఏల నిర్దేశంలో ఫిలిప్పైన్స్ సైన్యానికి శిక్షణ నిచ్చి రంగంలోకి దించి రైతాంగ తిరుగుబాటుపై యుద్ధాన్ని ప్రకటించాడు. పోలీసు బలగాలు ముఖ్యమైన హక్ నాయకత్వాన్ని అరెస్టు చేయడం, విలీన కమ్యూనిస్టు పార్టీలో లావా నాయకత్వం మితవాద పంథాను చేపట్టి పక్కదారి పట్టడం వల్ల హక్ తిరుగుబాటు 1954 మే నాటికి తాత్కాలికంగా వెనకపట్టు పట్టింది. కమ్యూనిస్టు పార్టీ మితవాద పార్టీగా మారిపోవడంతో హక్ గెరిల్లా సైన్యం తన కర్తవ్యాల నుండి వైదొలగింది.

## పార్టీ పునఃస్థాపన

1960ల ఉత్తరార్థంలో ప్రపంచంలోని పలు వలస, అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశాల్లో నూతన ప్రజాస్వామిక విప్లవాల, జాతీయ విముక్తి ఉద్యమాల; సామ్రాజ్యవాద–పెట్టుబడిదారీ దేశాల్లో వివిధ ఉద్యమాల (కార్మికుల, విద్యార్థుల, యువజనుల, మేధావుల, అమెరికాలో నల్లజాతి ప్రజల, పౌరహక్కుల, వియత్నాంపై అమెరికా యుద్ధవ్యతిరేక శక్తుల) నూతన పెను విప్లవ తరంగం ఎగిసింది. 1960 దశకంలోని రెండవ భాగంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని టిటో, థోరే, టోగ్లియాటీ, కృశ్చేవ్ ఆధునిక రివిజనిస్టు ముఠాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ ఆరంభించిన బృహత్‌చర్చ (గ్రేట్ డిబేట్), చైనాలో మహత్తర శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి. వీటి ప్రభావం సహజంగానే ఫిలిప్పైన్స్‌లోని నిజమైన కమ్యూనిస్టులపై కూడా పడింది. నిజమైన కమ్యూనిస్టు విప్లవ శక్తులు పాత సిపిపి నాయకత్వం అనుసరించిన మితవాద పంథాను తిరస్కరించి, సరైన విప్లవ పంథాను చేపట్టేందుకు ఇవి ఉత్ప్రేరకాలుగా పనిచేశాయి.

ఆ ప్రభావంతోనే దేశంలో 1960లలో జాతీయ ప్రజాస్వామిక ఉద్యమం తిరిగి ఉవ్వెత్తున లేచింది. అమెరికా సామ్రాజ్యవాదుల, బడా దళారీ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాల దోపిడి కింద నలిగి పోతున్న దేశ ఆర్థిక వ్యవస్థలో నానాటికీ పెరుగుతున్న సంక్షోభం వల్ల ప్రజలలో అసంతృప్తి పెరిగింది. నూతనంగా పైకి వస్తున్న కార్మికవర్గ విప్లవకారులు, పాత విలీన పార్టీలోని



అక్వినో కొట్టిపారేస్తున్నాడు. తన బూటకపు ప్రచారాల కోసం ఇతని ప్రభుత్వం వందల మిలియన్ల పెసోలను ఖర్చు చేస్తోంది. దేశంలో పేదరికం, నిరుద్యోగం, అధిక ధరలు, అధమ వేతనాలు, ఆకలి, ఇల్లు, భూమి తదితర తీవ్రమైన సామాజిక, ఆర్థిక సమస్యల తీవ్రతను కప్పిపుచ్చేందుకు అతను, అతని సైనిక అధికార్లు తప్పుడు లెక్కలను, సర్వేలను ముందుకు తీసుకువచ్చి వాస్తవాలను తలకిందులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తమకు బాజా వాయించని మీడియాను, మేధావులను అతను బహిరంగంగానే బెదిరిస్తున్నాడు. ఇతనిని చూస్తే ప్రజలకు నియంత మార్కోస్ గుర్తుకు వస్తున్నాడు. మార్కోస్ మార్షల్ లా కింద 70,000 మందిని జైళ్లలో కుక్కినపుడు వారిలో రాజకీయ ఖైదీలెవరూ లేరనే అబద్ధాన్ని అతను ప్రచారం చేశాడు. బెనిగ్నో అక్వినో రెండేళ్ల పాలనలో అరెస్టు చేసిన 385 మంది రాజకీయ ఖైదీలలో 170 మంది ఇప్పటికీ జైలు గోడల మధ్య నలిగిపోతుండగా అటువంటి వారెవరూ జైళ్లలో లేరని అతను ఖండించడం పచ్చి అబద్ధం.

## 'ఒప్లాన్ బయనిహాన్'లో మూలన పడిన 'శాంతి'

ప్రభుత్వం శాంతి చర్చల్ని నేడు పూర్తిగా పక్కన పెట్టేయాలని యోచిస్తోంది. విప్లవకారులను, ఉద్యమ నాయకులను సాధారణ నేరస్తుల్లాగా పరిగణిస్తూ క్రూరమైన దాడులు సాగిస్తోంది. బెనిగ్నో అక్వినో ప్రభుత్వం మూడవ వార్షికోత్సవం పూర్తి చేసుకునే లోపే విప్లవకారులు లొంగిరాని పక్షంలో ఇక ముందు శాంతి చర్చలు జరగబోవని అది బెదిరిస్తోంది. మరో వైపు, ఈ లోగా 'ఒప్లాన్ బయనిహాన్' సైనిక అణచివేత క్యాంపెయిన్ విజయవంతమైతే శాంతి చర్చల అవసరం ఉండదని కూడా ప్రభుత్వం, దాని బూర్జువా మేధావులు ఉబలాటపడుతున్నారు. నిజానికి ఇప్పటి వరకూ జరిగిన శాంతి చర్చలు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోవడంలో ప్రగతిని సాధించలేకపోయాయి. ప్రభుత్వం విప్లవకారులను బేషరతుగా లొంగిపోవాలని డిమాండ్ చేస్తూ, జెఎఎస్‌ఐజి రక్షణలో ఉన్న వ్యక్తులను, 350 మందికి పైగా వున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయ నిరాకరిస్తూ, మౌలిక సామాజిక, ఆర్థిక సంస్కరణలను వ్యతిరేకిస్తూ, అవసరమైన రాజకీయ, రాజ్యాంగపరమైన సంస్కరణలను, ఇంకా ఇలాంటి వాటిని అడ్డుకుంటూ ఏ క్షణంలో అయినా శాంతి చర్చల నాటకానికి తెరదించివేసే స్థితి కనపడుతున్నది.

బెనిగ్నో అక్వినో ప్రభుత్వం మోరో ఇస్లామిక్ లిబరేషన్ ఫ్రంట్‌తో జరిపిన శాంతి చర్చలు కూడా విఫలమయ్యాయి. తాము చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకపోవడంతో మోరో పోరాటకారులు స్వయంనిర్ణయాధికార హక్కు కోసం పోరాటబాటనే అనుసరించాలని నిర్ణయించుకున్నారు.

'ఒప్లాన్ బయనిహాన్'కు వ్యతిరేకంగా సిపిపి నాయకత్వంలో ఎన్‌పిఏ, ఎన్‌డిఎఫ్, ఇతర ప్రజా సంఘాలు, అనేక స్వతంత్ర పౌర సంస్థలు, పౌరహక్కుల సంఘాలు, సాయుధ–నిరాయుధ, రహస్య–బహిరంగ రూపాల్లో గత రెండు సంవత్సరాలుగా ప్రతిఘటనా పోరాటాలు సాగిస్తున్నాయి.

నాయకులను ఆయుధాలు, పేలుడు పదార్థాలు కలిగి ఉన్నారనే ఆరోపణలతో అరెస్టు చేశారు. 'మపను' సంస్థ సురిగావో డెల్ సర్‌లోని లియాంగా, సాన్ అగుస్టిన్, మరిహటాగ్, టాగోలలోని మనోబా ప్రజల వారసత్వ భూములను బడా మైనింగ్ కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తోంది.

## మానవహక్కుల పట్ల బెనిగ్నో అక్వినో కపట నాటకం

ఒక పక్క ఫిలిపినో ప్రజలపై ఫాసిస్టు నిర్బంధాన్ని అమలు చేస్తూ, మరో వైపు ఆగ్నేయాసియా దేశాల కూటమి - 'ఆసియాన్' (Association of South East Asian Nations-ASEAN) మానవహక్కుల ప్రకటనకు తన మద్దతు తెలియజేయడం ద్వారా బెనిగ్నో అక్వినో మానవహక్కుల విషయంలో కూడా తాజాగా తన కపటత్వాన్ని బయటపెట్టుకున్నాడు. ఇది అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదారి పట్టించడానికే తప్ప మరో అందుకు కాదు. 2012 నవంబర్ 20న కంబోడియాలో జరిగిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంలో ఈ మానవ హక్కుల ప్రకటనను ఆమోదించారు. ఒక నెల రోజుల ముందే ఫిలిప్పైన్స్ సైన్యం స్త్రీలను, గర్భవతులను, పిల్లలను ఊచకోత కోసింది. నవంబర్‌లో సైన్యం ఒక బారియో అధికారి తల నరికివేసింది. సమర్ ప్రాంతంలో రైతులను, రిజాల్ ప్రాంతంలో ఆదివాసీ మహిళలను అపహరించింది. కంపోస్టెలా లోయలో విచ్చలవిడి అరెస్టులు కొనసాగించింది. రెండు పట్టణాల్లో 28 మంది పౌరుల హిట్-లిస్ట్‌లు తయారు చేయగా కార్డిల్లెరా మానవహక్కుల కూటమి దీనిని వెలుగులోకి తెచ్చింది. ఈ కూటమి అధ్యక్షులు కూడా హిట్‌లిస్టులో ఉన్నారు. ఇదే నవంబర్‌లోనే విప్లవకారుల తలలకు వెలలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇది మరిన్ని మానవ హక్కుల ఉల్లంఘనలకు దారితీసింది. గతంలోలాగే ఫిలిప్పైన్స్ సైన్యం వాస్తవాలను దాచిపెడుతూ, పచ్చి అబద్ధాలు వల్లిస్తూ తన ఫాసిస్టు నేరాలను, మానవహక్కుల ఉల్లంఘనలను మరుగుపర్చేందుకు ప్రయత్నిస్తున్నది.

గత రెండేళ్ల కాలంలో 'ఒప్లాన్ బయనిహాన్'లో భాగంగా 114 మందిని హత్య గావించారు. 127 మందిపై హత్యా ప్రయత్నం చేశారు. డజన్ల మందిని చిత్రహింసలకు గురిచేశారు. 12 మందిని మాయం చేశారు. శాంతి చర్చలలో భాగంగా ఫిలిప్పైన్స్ ప్రభుత్వానికీ, ఎన్‌డిఎఫ్‌కీ మధ్య జరిగిన భద్రత, దాడి నిరోధక అంశాలపై సంయుక్త ఒప్పందం (Joint agreement on safety and immunity guarantee-JASIG) - ప్రకారం ఎన్‌డిఎఫ్ తరఫున కన్సల్టెంట్లను అరెస్టు చేయకూడదనే నిబంధన ఉంది కానీ రక్షణ ఉన్న కన్సల్టెంట్లను మాయం చేయడంపై నేటివరకు ఎటువంటి విచారణ లేదు.

## బెనిగ్నో అక్వినో విప్లవ ప్రతీఘాతుక గోబెల్స్ ప్రచార యుద్ధం

మానవహక్కుల ఉల్లంఘనలపై వచ్చిన ఆరోపణలన్నింటినీ 'కమ్యూనిస్టుల ప్రచారం'గా బెనిగ్నో



కొద్దిమంది అనుభవజ్ఞులు చేసిన ప్రచారం, సంస్థాపర కృషి క్రమేపీ ఫలితాల నిచ్చాయి.

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు చేసిన గొప్ప పోరాటం, వెనుకబడిన దేశాలలో జాతి విముక్తి పోరాటాలు, వియత్నాంపై అమెరికా యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాతో సహా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన నిరసనోద్యమం, పశ్చిమ దేశాలలో, జపాన్‌లో పెరుగుతున్న విద్యార్థి, మేధావి రాడికలిజం మొదలైన వాటి ద్వారా దేశంలో ప్రగతిశీల ప్రజా ఉద్యమం ప్రేరణ పొందింది.

మనీలాలోనూ, లూజాన్, విసయాస్, మిండనావో వంటి ఇతర పట్టణ కేంద్రాలలోనూ, విద్యార్థి, మేధావులలోనూ దేశభక్త ఉద్యమం పుట్టింది. అది సమాన హక్కులు, అమెరికా బేస్‌ల ఎత్తివేత, రిటైల్ వ్యాపారం జాతీయీకరణ, వియత్నాంపై అమెరికా దురాక్రమణ యుద్ధంలో ఫిలిప్పైన్స్ పాత్ర మొదలైన విషయాలకు విస్తరించింది.

బూటకపు ట్రేడ్ యూనియనిస్టుల ఆధిపత్యం తిరస్కరించి 1960ల చివరిలో కార్మిక సమ్మెలు మొదలయ్యాయి. విప్లవ కార్మికోద్యమం అభివృద్ధి అయ్యింది. ఇదే విధంగా గ్రామీణ ప్రాంతంలో భూమిపై హక్కు కోసం, భూస్వాముల అకృత్యాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటం అభివృద్ధి చెందింది. పునస్థాపిత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన భూస్వామ్య వ్యతిరేక పోరాటం తీవ్రతరమవుతూ సాయుధ వ్యవసాయ విప్లవోద్యమం దిశగా అభివృద్ధి అయ్యింది. భూకబ్జాలకు, దేశ, విదేశీ పెట్టుబడిదార్లకు, వారి సాయుధ గార్డుల వేధింపులకు వ్యతిరేకంగా అగసాన్, బుకిడ్‌నాన్, సురిగావో, (Agusan, Bukidnon, Surigao), మిండనావో ప్రావిన్స్‌లలో లుమడ్ మైనారిటీల సాయుధ కార్యకలాపాలు కూడా ఊపందుకున్నాయి.

ఈ క్రమంలోనే 1968 డిసెంబర్ 26న సిపిపి తిరిగి స్థాపించబడింది. జాతీయ ప్రజాస్వామిక విప్లవ సందేశం విశాల రైతాంగ ప్రజలను చేరుకుంది. వెనువెంటనే, టారుక్-సుములాంగ్ నేరస్త ముఠా (Taruc-Sumulong gangster clique) ప్రభావం కింద ఉండిపోయిన పాత గెరిల్లా సైన్యంలోని కొద్ది మంది విప్లవకర కమాండర్లపై, పోరాటయోధులపై నగరాలలోని విప్లవ ప్రచార ప్రభావం పడింది. వారు విప్లవ యువజన సంఘాల సంబంధాలలోకి వచ్చి, క్రమంగా నూతన పార్టీ సంబంధాల్లోకి వచ్చారు. ఇలా పాత రైతాంగ గెరిల్లా సైన్యంలో మిగిలినవారి నుంచి చీలి వచ్చిన 60 మంది విప్లవ కమాండర్లు, పోరాటయోధులతో 9 ఆటో రైఫిళ్లు, 20 దేశవాళీ తుపాకులతో 1969 మార్చి 29న నూతన ప్రజా సైన్యం (ఎన్.పి.ఏ.) ఏర్పడింది. అప్పటికి టార్లాన్ రెండవ జిల్లాలో 80 వేలమంది ప్రజల ప్రత్యక్ష మద్దతు, 50 వేలమంది సభ్యులను కలిగిన వివిధ ప్రజాసంఘాలలో పనిచేస్తున్న కొందరు కార్యకర్తలు, మరి కొంతమంది పార్టీ కేడర్లు తప్ప, అంతర్జాతీయంగా సోషలిస్టు స్థావరంగా జనచైనా ఉండడం అనేది తప్ప పార్టీకి మరే అండ లేదు. నూతన విప్లవ నాయకత్వం ఫిలిపినో విప్లవోద్యమ చరిత్రలోని అనుభవాలను క్రోడీకరించి అందులోని

మంచిపై ఆధారపడి ఫిలిప్పైన్స్ సమాజానికి మార్క్సిజం– లెనినిజం–మావోయిజాన్ని అన్వయించింది. దివాళాకోరు అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను కూలదోసేందుకు, పార్టీ సాధారణ రాజకీయ పంథాను, దీర్ఘకాల ప్రజాయుద్ధ సైనిక పంథాను, ఎత్తుగడలను రూపొందించింది. కార్మికులను, రైతాంగాన్ని, విద్యార్థులను, యువకులను, మేధావులను, మహిళలను, జాతులను, మైనారిటీలను సమీకరించడానికి, సంఘటితం చేయడానికి తగిన పోరాట వ్యూహాన్ని, ఎత్తుగడలను రూపొందించింది. ఎన్‌పిఏను అభివృద్ధి చేస్తూ, ఫిలిప్పైన్స్ జాతీయ ప్రజాస్వామిక సంఘటన (నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఫిలిప్పైన్స్–ఎన్‌డిఎఫ్‌పి)ను నిర్మించేందుకు వివిధ విప్లవ–ప్రజాస్వామిక ప్రజాసంఘాలను స్థాపించింది. క్రమంగా నూతన ప్రజాస్వామిక రాజ్యాధికార అంగాలను (పీపుల్స్ కమిటీలు)నిర్మించింది. గ్రామీణ ప్రాంతంలో విప్లవ సాయుధ పోరాటానికి, నగరాలలో విప్లవ రహస్య ఉద్యమానికి, చట్టబద్ధ ప్రజా ఉద్యమానికి పునాది వేసింది. మరోవైపు అంతర్జాతీయంగా వివిధ మావోయిస్టు సంస్థలు, పార్టీలతో కలిసి ప్రపంచ సోషలిస్టు విప్లవం కోసం, కార్మికవర్గ అంతర్జాతీయ కర్తవ్యాల నిర్వహణ కోసం కృషి చేయసాగింది. ఈ క్రమంలో సిపిపి నాయకత్వంలో 1971లో జాతీయ ప్రజాస్వామిక వేదిక సన్నాహక కమీషన్ ఏర్పడింది.

ఇదే కాలంలో మోరో జాతి ప్రజలు జాతి పీడనకు వ్యతిరేకంగా, స్వయం నిర్ణయాధికార హక్కు కోసం సంఘటితమై మిలిటెంట్ చర్యలకు దిగుతూ సాయుధ పోరాటాన్ని ఆరంభించారు.

ఎన్‌పిఏ ఏర్పడిన వెంటనే 1969, 70లలో అది ఫిలిప్పైన్స్ ప్రభుత్వ సాయుధ బలగాలపై అనేక దాడులు చేసింది. రీజినల్ స్థాయిలో పార్టీ కమిటీలను, ఎన్‌పిఏ కమాండ్‌లను నిర్మించాలని పార్టీ 1969లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ 1970–72 మధ్యలో మాత్రమే అది ఆచరణలోకి వచ్చింది. ఇలా ఉత్తర లూజాన్ (North Luzon), మధ్య లూజాన్, మనీలా–లూజాన్, దక్షిణ లూజాన్, పశ్చిమ విసయాస్, మిండనావో తదితర ప్రాంతాల్లో రీజినల్ కమాండ్లు ఏర్పడ్డాయి.



నూతన ప్రజాసైన్యం (ఎన్.పి.ఏ.)

1972 నుంచి 1974 వరకు ఎన్‌పిఏ దేశవ్యాప్తంగా విస్తరించిన కాలంగా, పార్టీ, ఎన్‌పిఏ, ఎన్‌డిఎఫ్ ప్రిపరేటరీ కమీషన్ (1973లో ఎన్‌డిఎఫ్) ఏర్పడిన మొదటి దశాబ్దాన్ని (1969–79) దేశవ్యాప్తంగా సాయుధ విప్లవానికి నాంది పలికిన కాలంగా, దేశంలోని కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలలో గెరిల్లా ఫ్రంట్లు, గెరిల్లా జోన్లు, గెరిల్లా బేస్‌లు అభివృద్ధిపరిచిన కాలంగా చెప్పుకోవచ్చు. 1979 వరకు ఎన్‌పిఏ ప్రధానంగా సాయుధ ప్రచార దళాలుగా, గెరిల్లా దళాలుగా ఆపరేట్ అయ్యింది. అయితే శత్రువుపై దాడి చేసే బలగాలుగా,



పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగా పేద మత్స్యకారుల ప్రజా సముదాయాలలో ప్రత్యేకించి బైకోల్ రీజియన్‌లో, పశ్చిమ మిండనావోలో నిఘా కోసం, ఇంటలిజెన్స్ ఆపరేషన్ల కోసం నిధులను ఖర్చు చేస్తున్నది.

అక్వినో ప్రభుత్వం, మైనింగ్ కంపెనీలు దేశంలోని ఖనిజ సంపదను కొల్లగొడుతూ పర్యావరణానికి హాని కలిగిస్తుండగా, భారీ మైనింగ్‌ను వ్యతిరేకించే లుమడ్ మైనారిటీ ప్రజా నాయకులపై, కార్యకర్తలపై ఫాసిస్టు సైన్యం నిరంతరం దాడులు సాగిస్తోంది. లుమడ్ మైనారిటీ జాతి ప్రజలను బలవంతంగా నిర్వాసితుల్ని చేస్తున్నారు. మానవహక్కులు అనే మాటకు తావులేకుండా లుమడ్ మైనారిటీలను ఆ ప్రాంతం నుంచి పారదోలడానికి ప్రత్యేకంగా 'న్యూ ఇండిజినస్ పీపుల్స్ ఆర్మీ ఫర్ రిఫార్మ్' అనే హంతక పారామిలటరీ బలగాన్ని 'ఒప్లాన్ బయనిహాన్' రూపకర్తలు ఏర్పర్చారు. ఈ విధంగా వందలాది మంది విప్లవ ప్రతిఘాతకులను సాయుధం చేశారు. ఫలితంగా అక్కడ బీభత్సం విలయతాండవం చేస్తోంది. రైతాంగంపై, ప్రత్యేకించి మహిళలు, పిల్లలపై అత్యాచారాలు సాగుతున్నాయి. ఇటీవల మైనింగ్ వ్యతిరేక నిరసన ప్రదర్శనలపై ప్రభుత్వ సాయుధ ఏజెంట్లు దాడి చేశారు. భారీ మైనింగ్‌ను వ్యతిరేకించిన 74 మంది లుమడ్ కార్యకర్తలకు ఎన్‌పిఏతో సంబంధాలున్నాయని కుట్ర కేసులు నమోదు చేసి జైళ్లలో బంధించారు. తమ తాతల నాటి భూముల నుంచి దూరం చేస్తూ, వృద్ధులపై, పిల్లలపై దాడులు చేస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న లుమడ్ నాయకులను హత్య గావిస్తున్నారు. 2012 అక్టోబర్‌లో మైనారిటీ లుమడ్ జాతి నాయకుడు కగయాన్ డె ఒరోను హత్య గావించగా, భారీ మైనింగ్ వ్యతిరేక సంస్థ అయిన 'కలుంబే'కి (ఉత్తర మిండనావోలోని లుమడ్ సంస్థల ప్రాంతీయ ఐక్యసంఘటన) అనుబంధ సంస్థ అయిన 'పనగలసగ్' సంస్థ అధ్యక్షులు గిల్‌బర్ట్ పబొరదను కాల్చిచంపారు. ఆరు నెలలకు పైగా ప్రొవిన్షియల్ రాజధానిలో టిగ్వాహనాన్ తెగకు చెందిన లుమడ్ ప్రజలు ఆందోళన చేయగా, వారిని అక్కడ నుంచి తరిమివేయడం కోసం వారి బారియో కెప్టెన్, ఉద్యమ నాయకుడు అయిన జిమ్మీ లిగుయాన్‌ను న్యూ ఇండిజీనియస్ పీపుల్స్ ఆర్మీ రిఫార్మ్ పారామిలటరీ బలగాలు హత్య చేశాయి. ఈ హత్యపై విచారణ జరపాలని, తమకు వారసత్వంగా లభించిన 52,000 హెక్టార్ల భూములను మైనింగ్ కంపెనీల, ప్లాంటేషన్ల పరం చేయకుండా ఆపాలని లుమడ్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం విదేశీ నిధులతో మౌలిక సదుపాయాల (రోడ్లు) ప్రాజెక్టుల నిర్మాణానికి వేలాది పట్టణ పేద ప్రజల నివాసాలను కూల్చివేస్తోంది. దీనికి అడ్డం వచ్చినవారిని పిట్టల్ని చంపినట్లుగా కాల్చి చంపుతోంది.

కరగా రీజియన్‌ను సైనిక శిబిరంగా మార్చడం, అక్కడి మమన్వా మైనారిటీలపై జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'కసలో' అనే సంస్థ ప్రధాన కార్యదర్శి జెనాస్‌క్యూ ఎన్‌రిక్విజ్‌పై, స్థానిక ప్రజా పార్టీ ఉపాధ్యక్షుడు కట్రిబుపై మరో 36 మందిపై తప్పుడు కేసులు మోపి అరెస్టు చేశారు. దీనికి ముందు 'మపసు' అనే సంస్థకు చెందిన 37 మంది

తూర్పు విసయాస్‌లో సమర్ ప్రావిన్స్‌తో సహా విప్లవోద్యమానికి బలమైన ప్రాంతాలలో మానసిక యుద్ధంలో భాగంగానే ఖర్చు చేశారు. ఎన్‌పిఏను ఎదుర్కొనేందుకు సైన్యం, పోలీసు బలగాలు, స్థానిక ప్రభుత్వ యూనిట్లన్నీ ఈ పథకాల్ని సమన్వయంతో అమలు చేశాయి. 2010లో తూర్పు సమర్‌లోని బలంగిగా, మస్‌లాగ్ పట్టణాలలో, ఉత్తర సమర్‌లోని లావోయాంగ్, మన్‌డ్రాగన్, సాన్ రోక్‌లలో వీటిని ప్రయోగించారు. వీటిని ప్రభుత్వ అధికారులు కాక సైనిక అధికారులే సిఎంఓ బెటాలియన్ల ద్వారా స్పష్టంగా 'ఒప్లాన్ బయనిహాన్'లో భాగంగానే అమలు చేశారు. వీటితో పాటు విప్లవోద్యమానికి వ్యతిరేకంగా ఇతర ప్రచార కార్యక్రమాలు, ఇంటలిజెన్స్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేయటాన్ని సమన్వయించారు. ఇందులో ఆయా ప్రాంతాలకు సంబంధించిన మొత్తం ఇంటలిజెన్స్ సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఉదాహరణకు, తాగునీటి ప్రాజెక్టు ఏర్పాటు చేసే పేరుతో సంబంధిత బారియోలో అన్ని నీటి వనరుల సమాచారాన్ని సేకరించడం, మ్యాపులను తయారు చేసుకోవడం. సెప్టెంబర్ నెలలో లేటె బారియోలో గ్రామస్థుల ఫోటోలు తీసేందుకు ప్రయత్నించగా వారు తీవ్రంగా వ్యతిరేకించారు. రేడియో ద్వారా సైన్యం కుట్రలను బహిర్గతం చేశారు. 2013 నాటికి, బడా మైనింగ్ కంపెనీలు స్వేచ్ఛగా చొరబడేందుకు, దానిని అడ్డగించే విప్లవ బలగాలపై వేగంగా దాడి చేసేందుకు సైన్యానికి సౌకర్యం కల్పించేందుకు వీలుగా ఉత్తర సమర్–సమర్–తూర్పు సమర్ సరిహద్దున రోడ్డు నిర్మాణం చేస్తున్నారు.

బెనిగ్నో అక్వినో ప్రభుత్వం పేదరిక నిర్మూలన పేరుతో చేపట్టిన కార్యక్రమాన్ని 'షరతులతో కూడిన డబ్బు బదిలీ పథకం' పేరుతో పెద్దయెత్తున ప్రచారం చేస్తూంది. దీని ద్వారా ప్రభుత్వ అధికారులు, ధనిక రైతులతో సహా ప్రాయోజిత పేద కుటుంబాలకు డబ్బు ముట్టజెబుతారు. దీని లక్ష్యం అతి తక్కువ కాలంలో కొన్ని ప్రజా సముదాయాల విధేయతను కొనివేయటం. ఈ పథకం ప్రధానంగా గెరిల్లా ఫ్రంటులలో అమలుకై ఉద్దేశించినది. దీని అసలు లక్ష్యం కౌంటర్ ఇన్‌సర్జెన్సీ పథకం 'ఒప్లాన్ బయనిహాన్'కు తోడ్పడడమే.

## పర్యావరణ (ఎకో)–టూరిజం, భారీ మైనింగ్ ప్రయోజనాల రక్షణ కోసమే కౌంటర్ ఇన్‌సర్జెన్సీ పథకం

అమెరికా, యూరోప్, జపాన్, ఆస్ట్రేలియా తదితర సామ్రాజ్యవాదులకు కాసుల పంటలు పండించే పర్యావరణ టూరిజం, సముద్ర గర్భంలో మైనింగ్ (గనుల తవ్వకం) ప్రాజెక్టుల నిర్మాణం వల్ల పర్యావరణమూ, దేశంలోని మత్స్యపరిశ్రమ తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. నల్ల ఇసుక, బంగారం, రాగి, సీసం, జింకు ఖనిజాల తవ్వకాల కోసం, చమురు, గ్యాస్ వెలికితీత కోసం, టూరిజం పరిశ్రమ కోసం వేలాది హెక్టార్ల భూముల నుంచి మత్స్యకారులను, రైతాంగాన్ని నిర్వాసితులను చేస్తున్నారు. ఈ పర్యావరణ విధ్వంస ప్రాజెక్టులకు వ్యతిరేకంగా ఫిలిప్పైన్స్ మత్స్యకారుల ఆందోళనలను అణచివేసే స్పష్టమైన లక్ష్యంతో అక్వినో ప్రభుత్వం కౌంటర్ ఇన్‌సర్జెన్సీ



అవసరమైన పక్షంలో బలగాల సమీకరణకు కేంద్రంగా ఉపయోగపడేందుకు కొన్ని ప్లాటూన్లు కూడా ఉండేవి. 1979లో ప్లాటూన్లు, కంపెనీ సైజు యూనిట్లు ఏర్పడడం మొదలయ్యింది. మైదానాల్లో స్పారో యూనిట్లు (పిచ్చుక దళాలు) ఏర్పడ్డాయి. సాయుధ పార్టిజాన్ యూనిట్లు శత్రు ప్రాంతాలలో రహస్యంగా పనిచేసే చాలా చిన్నసైజు గెరిల్లా దళాలు. ఇలా పూర్తి మైదానాల్లో కార్యకలాపాలు విస్తృతమయ్యాయి.

1970 జనవరి–మార్చి మధ్య రాజధాని మనీలాలో మిలిటెంట్ యువజన, విద్యార్థి సంఘాల నాయకత్వంలో 'ఫస్ట్ క్వార్టర్ స్టార్మ్'గా ప్రసిద్ధి చెందిన నిరసన చర్యలు బద్దలయ్యాయి. ఒక్కో నిరసన ప్రదర్శనలో 50 వేల నుంచి లక్ష మంది ప్రజలు పాల్గొన్నారు. ఇవి దేశంలోని పెద్ద నగరాలకు, పట్టణాలకు వ్యాపించాయి. ఇవి జాతీయ చైతన్యంతో బలమైన రాజకీయ, సాంస్కృతిక ఉద్యమంగా అభివృద్ధి చెందాయి. అమెరికా సామ్రాజ్యవాదం, భూస్వామ్యం, దళారీ పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా మౌలిక సమస్యలను ముందుకు తెచ్చాయి. ఈ ఉద్యమం మునుపెన్నడూ లేని స్థాయిలో జాతీయ ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాన్ని ప్రచారం చేసింది. ఫిలిప్పైన్స్ ప్రజల విప్లవ పోరాటంలో, సమరశీలతలో ఒక కొత్తదనాన్ని తీసుకొచ్చింది.

పార్టీని, ఎన్‌పిఏను పురిట్లోనే దెబ్బతీయడం కోసం మార్కోస్ నిరంకుశ ప్రభుత్వం 1968 నుండి 1970ల ప్రారంభం వరకు 'మొగ్గలోనే తుంచివేయటం' (నిప్ ఇన్ ద బడ్) అనే దాడి క్యాంపెయిన్ చేపట్టింది. 1970ల నుంచి 1986 వరకు 'ఒప్లాన్ మమమయాన్'ను చేపట్టి ఊచకోతలు, కాల్చివేతలు, పెద్దయెత్తున సాయుధ దాడులు, బలవంతంగా నిర్వాసితుల్ని చేయడం, బాంబింగ్, ప్రజా సముదాయాలను సమూలంగా దగ్ధం చేయడం, బెదిరింపులు, లూటీలు, చట్టవ్యతిరేక అరెస్టులు–నిర్బంధాలు–చిత్రహింసల ద్వారా సకల ప్రజాస్వామిక హక్కులను క్రూరంగా అణగదొక్కాలని ప్రయత్నించింది.

అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలో సంక్షోభం పెరుగుతూ, ప్రజలు విప్లవ మార్పు కోసం నినదిస్తూన్న స్థితిలో మార్కోస్ 1972 సెప్టెంబర్‌లో మార్షల్ లా (సైనిక పాలన) విధించి ఫాసిస్టు నియంతృత్వాన్ని ముందుకు తెచ్చాడు. ప్రజాస్వామిక హక్కులను మునుపెన్నడూ లేనివిధంగా అణచివేశాడు. దేశభక్త, ప్రగతిశీల శక్తులే కాక, అధికార పక్షాన్ని విమర్శించే ఇతర పాలకవర్గాలు కూడా తీవ్ర నిర్బంధానికి గురయ్యాయి. లక్షన్నర మంది ప్రజలను ఊచకోత కోశారు. 60 లక్షలకు మించి ప్రజలు నిర్వాసితులయ్యారు. అరెస్టులు, చిత్రహింసలు సాధారణమయ్యాయి.

ఏదిఏమైనా, విప్లవ పరిస్థితులు పరిపక్వం కావడంతో మార్షల్ లా విధించక ముందు నుండే ప్రజాయుద్ధం విస్తృతమయ్యింది. దోపిడి, పీడన, ఫాసిస్టు అణచివేత సహించలేని స్థాయికి చేరుకోవడంతో సిపిపి నాయకత్వంలో పీడిత ప్రజలు మార్కోస్ నియంతృత్వాన్ని ధిక్కరించి ధైర్యంగా ప్రతిఘటించారు. ప్రజా సాయుధ ప్రతిఘటన తీవ్రతరమవుతూ క్రమంగా విస్తరించింది. జాతీయ

ప్రజాస్వామిక వేదిక సన్నాహక కమీషన్, మార్షల్ లా ఫలితంగా అజ్ఞాతంలోకి వెళ్లిన అన్ని ప్రజా శక్తుల సమైక్యతకు స్థిరమైన పునాదిని కల్పించేందుకు 1973 ఏప్రిల్ 24న పది సూత్రాల కార్యక్రమాన్ని విడుదల చేసింది. ఆ తర్వాత ఈ తేదీనే ఫిలిప్పైన్స్ జాతీయ ప్రజాస్వామిక వేదిక (ఎన్‌డిఎఫ్) స్థాపన దినంగా ప్రకటించారు.

ప్రజాసైన్యం, ఐక్యసంఘటన బలమైన పునాదులపై నిలబడడంతో గ్రామీణ ప్రాంతాల్లో సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటం కార్చిచ్చులా వ్యాపించింది. మొదట దీవులలోని వ్యూహాత్మక ప్రాంతాల్లో, ఆ తరువాత ద్వితీయ ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో కృషిపై విప్లవ శక్తులు దృష్టి సారించాయి. పర్వత ప్రాంతాల నుంచి సాయుధ పోరాటం మైదానాలకూ, పట్టణాలకు, సముద్ర తీరానికి కూడా వ్యాపించింది. భూమి కౌలు రేట్లు తగ్గించాలనీ, రుణాల మీద వడ్డీలు తగ్గించాలనీ, రైతుకూలీలకు కూలి పెంచాలని, పంటలకు గిట్టుబాటు ధరలు పెంచాలని జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలతో ఉద్యమం పురోగమించింది. కార్మిక, విద్యార్థి, మహిళా, మేధావి, పట్టణ పేదల ఉద్యమాలు తీవ్రతరమయ్యాయి. బహిరంగ–రహస్య ఉద్యమాలు సమన్వయంతో వేగంగా అభివృద్ధి చెందాయి.

పై ప్రజా వెల్లువలలో ఎన్‌డిఎఫ్ పాత్ర ప్రముఖమైంది. దీనికి పార్టీ ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందింది. విప్లవోద్యమ చరిత్రలో లావా మితవాద సంస్కరణవాద పంథాకు వ్యతిరేకంగా పోరాడుతూ సరైన పంథాను చేపట్టి చట్టబద్ధ–చట్టవ్యతిరేక ఉద్యమాల అనుభవాలు పొందిన ఎన్‌డిఎఫ్ వివిధ విప్లవ–ప్రజాస్వామ్య ప్రజా సంఘాలను నిర్మించడంలో, సంఘటితం చేయడంలో కీలక పాత్ర పోషించింది. అది అనేక సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించింది. నిరంకుశ దళారీ పాలకులకు వ్యతిరేకంగా లక్షలాది ప్రజలను కదిలించింది. గ్రామీణ ప్రాంతాలలో పుట్టి పెరుగుతున్న ప్రత్యామ్నాయ విప్లవ ప్రజా రాజ్యాధికార అంగాలను సమన్వయిస్తూ వాటిని బలోపేతం చేసేందుకు కృషి చేసింది. పార్టీ, ఎన్‌పిఎ, ఎన్‌డిఎఫ్‌లు కలిసి సమైక్యంగా సాగించిన కృషి ఫలితంగా గెరిల్లా ఫ్రంట్లు, గెరిల్లాజోన్లు, గెరిల్లా బేస్‌లు ఏర్పడి అభివృద్ధి చెందాయి. ప్రజాయుద్ధం మరింత ఉన్నతదశకు పురోగమించింది. ఈ అనుభవం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఐక్యసంఘటనకు కార్మికవర్గ నాయకత్వం ఉండాలని, సాయుధ పోరాటంలో కార్మిక–కర్షక మైత్రి ఉండి తీరాలని మరోసారి రుజువైంది. ఆ విధంగానే విప్లవంలో పట్టణ పెటీబూర్జువా వర్గం, ఊగిసలాడే మధ్య బూర్జువా వర్గంతో సహా మౌలిక వర్గాలను సమీకరించడం సాధ్యమవుతుంది. అభివృద్ధి నిరోధక వర్గాలలోని చీలికలను ఉపయోగించుకొని, వారిని వేరుచేసి, వారి అధికారాన్ని ధ్వంసం చేయడం, నూతన ప్రజాస్వామిక అధికారాన్ని స్థాపించడం సాధ్యమవుతుంది. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి పార్టీకీ, ఐక్యసంఘటనకు ఒకే కార్యక్రమం, ఒకే విప్లవకర వర్గపంథా ఉండాలని ఎన్‌డిఎఫ్ అనుభవం



చేయడం, చిత్రహింసలు, చట్టవ్యతిరేక గాలింపు చర్యలు–అరెస్టులు–నిర్బంధాలు, మానవహక్కుల ఉల్లంఘనలు నిరాఘాటంగా సాగుతున్నాయి. బాంబు దాడులు, తుపాకి కాల్పులు, ఊచకోతలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. ఈ ఆపరేషన్లు ప్రజల జీవనోపాధిని, ఇళ్లను, ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయి. పదుల వేల సంఖ్యలో ప్రజలు రక్షణ కోసం తమ నివాసాలను వదిలిపెట్టి వలసపోతున్నారు. గ్రామస్తులను బలవంతంగా పారామిలటరీ గ్రూపులలో చేర్చుకుంటున్నారు.

2011 నుంచి ఒప్లాన్ బయనిహాన్ కింద క్రూరమైన సైనిక ఆపరేషన్లను 'శాంతి–అభివృద్ధి' ముసుగులో నిర్వహించారు. సైనిక టీములు 'శాంతి, అభివృద్ధిల కోసం సముదాయాల్ని ఆర్గనైజ్ చేయడం' (Community Organizing for Peace and Development-COPD) పేరుతో 'స్పెషల్ ఆపరేషన్లను' నిర్వహిస్తూ గ్రామస్తులను సైన్యం అదుపులోకి తెచ్చుకుంటున్నారు. స్కూళ్లను, కమ్యూనిటీ హాళ్లను, ఇతర ప్రజా భవనాలను క్యాంపులుగా చేసుకొని ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. రైతుల ఇళ్లల్లో సైనికులు బలవంతంగా తిష్టవేస్తున్నారు.

సైన్యం ప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని డబ్బు ఆశచూపి మహిళలను, యువతను లక్ష్యంగా చేసుకొని వారికి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నది. మాదకద్రవ్యాలు, తాగుడు, ఇతర అనైతిక పద్ధతులను సైన్యం ప్రోత్సహిస్తూ వాటి ద్వారా ప్రయోజనం పొందాలని చూస్తోంది. ఇందులో సంఘవ్యతిరేక శక్తులను గుర్తించి వారిని బారియో ఇంటలిజెన్స్ నెట్‌వర్క్‌లోకి రిక్రూట్ చేసుకుంటున్నది.

గ్రామస్తుల కార్యకలాపాలపై కూడా సైన్యం నిఘా పెడుతోంది. జనాభా లెక్కల సేకరణ, ప్రభుత్వ కార్యక్రమాలను వ్యతిరేకించే వ్యక్తులను, సంస్థలను గుర్తించే పేరుతో సైనికులు ఇంటింటికీ తిరుగుతున్నారు. బహిరంగంగా మార్షల్ లా ప్రకటించినట్లుగానే కర్ఫ్యూలను, ఇతర నిర్బంధ చర్యలను చేపడుతున్నారు. తమను వ్యతిరేకించే వారిని ఎన్‌పిఏ సభ్యులని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

ప్రజల ఐక్యతను దెబ్బతీయడం, వారి ప్రతిఘటనను తప్పుదారి పట్టించడం కోసం సైనికులు తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేస్తున్నారు, మోసపూరిత కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నారు. బూటకపు వ్యవసాయ సంస్కరణలతో సహా డబ్బు బదిలీ పథకాలు వంటి విప్లవ వ్యతిరేక కార్యక్రమాలను సైన్యమే నేరుగా అమలు చేస్తోంది.

## ప్రజల్ని పక్కదారి పట్టించేందుకే బూటకపు సంస్కరణలు

అక్వినో ప్రభుత్వం చెబుతున్నట్లుగా వివిధ పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి జరుగుతుందనడంలో ఏమాత్రం వాస్తవం లేదు. అవి విప్లవ ప్రతీఘాతుక యుద్ధం 'ఒప్లాన్ బయనిహాన్'లో భాగంగా అమలవుతున్న పథకాలు మాత్రమే. వీటి కోసం కేటాయించిన 1.9 బిలియన్ల పెసోల నిధులు

ఆర్గనైజ్ చేయడం. ఇందులో భాగంగా సెక్టార్ డిఫెన్స్ వ్యవస్థ, కమ్యూనిస్టు వ్యతిరేక సంస్థలు, పార్టీలు, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఏర్పరుస్తున్నారు. విప్లవ క్యాడర్లను, చట్టబద్ధ ప్రజాస్వామ్య ఉద్యమ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారు.

## దేశాన్ని సైనికీకరిస్తున్న అక్వినో ప్రభుత్వం

దేశవ్యాప్త ప్రజా వెల్లువలో ఫిలిప్పైన్స్ నియంత మార్కోస్ మట్టిగరిచినప్పటికీ దేశంలో విస్తరిస్తున్న విప్లవోద్యమాన్ని, ప్రజా ఉద్యమాలను, జాతి విముక్తి పోరాటాలను అణచివేసే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదుల నిర్దేశంలో దేశాన్ని సైనికీకరించే ప్రక్రియలో ఏమాత్రం మార్పు రాలేదు. కుళ్లిపోయిన అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థను కాపాడే లక్ష్యంతోనే ఈ సైనికీరణ సాగుతోంది. అందువల్లనే అమెరికా-మార్కోస్ నియంతృత్వంలోని సైనిక అధికారాలు నేటికీ దేశంలో అదే విధంగా కొనసాగుతున్నాయి. అంటే, దేశంలో అప్రకటిత మార్షల్ లా అమలులో ఉందన్నమాట.

మార్కోస్ మార్షల్ లా విధించిన సమయానికి ఫిలిప్పైన్స్ సైన్యం ఒక లక్ష సంఖ్యతో ఉండగా నేటికి అది రెట్టింపు అయ్యింది. ఫిలిప్పైన్స్ పోలీసు బలగాల సంఖ్య 1,15,000 నుంచి 1,40,000లకు పెరిగింది. పారామిలటరీ బలగాలను, సైన్యం నియంత్రణలోని ఇతర సాయుధ బలగాలను వీటితో కలిపితే ఈ సంఖ్య ఎన్నో రెట్లు అవుతుంది. అమెరికా సైనిక సలహాదారుల సూచనల మేరకు సైన్యాన్ని ఆధునీకరిస్తున్నారు. సైన్యంలోని కీలకమైన అధికారులు వెస్ట్ పాయింట్ మిలటరీ అకాడమీ, అన్నాపొలిస్ నావల్ అకాడమీ, ఫోర్ట్ బెనింగ్ వంటి అమెరికా సైనిక సంస్థలకు వెళ్లి శిక్షణ పొందుతూ అమెరికా సిఐఏ ఏజెంట్లుగా తయారై వస్తున్నారు. అమెరికా సైనిక వ్యూహానికి అనుగుణంగానే ఫిలిప్పైన్స్ ప్రభుత్వం విప్లవ వ్యతిరేక యుద్ధాలను సాగిస్తున్నది. నేటి 'ఒప్లాన్ బయనిహాన్' ఇందులో భాగమే.

పేద రైతాంగం, జాతీయ మైనారిటీలు ఫిలిప్పైన్స్ సైన్యం దాడికి ప్రధాన లక్ష్యాలు అయ్యారు. విస్తరిస్తున్న ప్రజా ప్రతిఘటనను అణచివేయడం, వికసిస్తున్న ప్రజాస్వామ్య అధికారాన్ని ధ్వంసం చేయడం, విదేశీ వాణిజ్య ప్రయోజనాలను కాపాడడం కోసమే సైనికీకరణ సాగుతోంది. అర్రోయో ప్రభుత్వం నాటి నుండే పట్టణ పేదల బస్తీలను వివిధ ప్రభుత్వ-ప్రైవేట్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సైనికీకరిస్తున్నారు. విదేశీ మైనింగ్ ప్రాంతాలు, వ్యాపార ప్లాంటేషన్లు, బడా వాణిజ్య పంటల క్షేత్రాలలో ప్రత్యేకించి సైనికీకరణ తీవ్రంగా సాగుతోంది. అలాగే నిర్మాణంలో ఉన్న విదేశీ కంపెనీల ప్రయోజనాల కోసం నిర్మించే మెగా డ్యామ్‌లు, ఇతర విధ్వంసక 'అభివృద్ధి' ప్రాజెక్టుల ప్రాంతాల్లో సైనికీకరణ తీవ్రంగా సాగుతోంది. దేశంలోని వివిధ మైనింగ్ ప్రదేశాలలో, భారీ డ్యామ్‌ల నిర్మాణం సాగుతున్న ప్రాంతాల సైనికీకరణ తీవ్రంగా ఉంది.

నిర్బంధం అత్యంత క్రూరంగా, బీభత్సంగా అమలవుతోంది. హత్యలు, వ్యక్తులను మాయం



రుజువు చేసింది. అర్ధవలస, అర్ధభూస్వామ్య పరిస్థితుల్లో, దీర్ఘకాల ప్రజాయుద్ధాన్ని, రెండు దశల విప్లవాన్ని (మొదట నూతన ప్రజాస్వామిక విప్లవం, తర్వాత సోషలిస్టు విప్లవం), వాటి మౌలిక సూత్రాలను, వీటి నిర్దిష్ట అన్వయింపును విజయవంతమైన చైనా, వియత్నాం విప్లవ అనుభవాల నుండి సిపిపి నేర్చుకుంది.

అదే సమయంలో పార్టీ పట్టణాలలో ప్రజా సంఘాలను ఆర్గనైజేషన్ డిపార్ట్‌మెంట్ (నిర్మాణ విభాగం) కింద ఉన్న బ్యూరోల ద్వారా గైడ్ చేసింది. శత్రుదాడిలో పట్టణాల్లో వాటిని అజ్ఞాతంగా నిలబెట్టుకోవడం ప్రధాన సమస్య. మార్కోస్ నిరంకుశ పాలనలో సైతం అలా వాటిని నిలబెట్టుకుంటూనే, మార్షల్ లా విధించిన వెంటనే ఎన్‌డిఎఫ్ నాయకత్వాన 'లిబరేషన్' బులెటిన్‌ను ప్రచురించడం జరిగింది. ఇది విప్లవోద్యమ న్యూస్ ఏజెన్సీ పాత్ర నిర్వహించడం కోసం పార్టీకి చెందిన 'నేషనల్ ప్రెస్ బ్యూరో' సహకారం, సహాయంతో 'ఫ్రీ ఫిలిప్పైన్స్ న్యూస్ సర్వీస్'ను కూడా ప్రారంభించింది. పట్టణాల్లో శత్రు నిఘా పెరిగిన క్యాడర్లను, ప్రజా కార్యకర్తలను పార్టీ పెద్దసంఖ్యలో గెరిల్లాజోన్లకు పంపింది. 1975, 76లలో కార్మిక, విద్యార్థి ఉద్యమాలు వెల్లువెత్తాయి. గెరిల్లాజోన్ల వెలుపల చట్టబద్ధ రైతాంగ సంఘాల నిర్మాణం మొదలైంది. చట్టబద్ధ ప్రగతిశీల ప్రజా ఉద్యమం క్రమంగా అభివృద్ధి చెందడంలో 'క్రిస్టియన్స్ ఫర్ నేషనల్ లిబరేషన్' (సి.ఎన్.ఎల్.) గొప్ప పాత్ర పోషించింది. తద్వారా ఎన్‌డిఎఫ్ మరింత సంఘటితపడి బలోపేతమైంది. 1976, 77 నాటికి విప్లవోద్యమాన్ని అణచడంలో అమెరికా తొత్తు మార్కోస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టమైపోయింది. విప్లవోద్యమం అభివృద్ధి చెంది విస్తరించింది.

పటిష్టమైన ఎన్‌డిఎఫ్ నిర్మాణం ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయడానికి కీలకమైన శక్తిగానూ, సాయుధ పోరాటానికి నిర్మాణ రూపంగానూ ఉంటుందనే పంథాను 1980లో సిపిపి ముందుకు తెచ్చింది.

ఇలాంటి అత్యంత అనుకూల పరిస్థితులలో 1980ల మొదటి సగభాగంలో ఎన్‌పిఏ ఎత్తుగడల ఎదురుదాడులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నవి. 1980-83 మధ్య వివిధ ప్రావిన్స్‌లలో గెరిల్లా ఫ్రంటులు ఏర్పడ్డాయి. సాయుధ వ్యవసాయ విప్లవ సంస్కరణల కనీస కార్యక్రమం అమలైంది. రాజకీయ అధికార అంగాలు ఏర్పడ్డాయి. 1985 నాటికి ఎన్‌పిఏ 7 వేల రైఫిళ్లు కలిగిన సైన్యంగా అభివృద్ధి అయ్యింది.

దక్షిణాన మోరో ప్రజలు మార్కోస్ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా సైన్యాన్ని నిర్మించుకొని సాయుధ తిరుగుబాటు సాగించారు. మోరో రివల్యూషనరీ ఆర్గనైజేషన్ (ఎం.ఓ.ఆర్.ఓ.) ఎన్‌డిఎఫ్‌లో భాగస్వామి అయ్యింది. ఎన్‌పిఏ వీరిని సంఘటితం చేసింది. పర్యావరణాన్ని ధ్వంసం చేసే చికో నదిపై ఆనకట్ట నిర్మాణాన్ని, అబ్రాలో సెల్లోఫిల్ కార్పొరేషన్‌ను కార్డిల్లెరా ప్రజలు బలంగా ప్రతిఘటిస్తూ, స్వయం నిర్ణయాధికారం కోసం ప్రజా సైన్యాన్ని, విప్లవ ఫ్రంట్‌ను నిర్మించడంలో భాగమయ్యారు.

దేశంలోని ఇతర ప్రాంతాలలో ముఖ్యంగా మిండనావోలోని లుమడ్ ప్రజలలో విప్లవోద్యమం అభివృద్ధి చెందింది. 1981లో కార్డిల్లెరా పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఏర్పడి ఎన్‌డిఎఫ్‌లో చేరింది. 1980లో బెల్జియంలో అన్‌ట్వెర్ప్ (Antwerp) నగరంలోని పర్మనెంట్ ప్రజా ట్రిబ్యునల్ ముందు మార్కోస్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎంఎన్ఎల్ఎఫ్‌తో కలిసి ఎన్‌డిఎఫ్ ప్రణాళికాబద్ధంగా పోరాటం నిర్వహించింది. తద్వారా దేశంలో సాగుతున్న విప్లవోద్యమానికి విదేశాలలో నైతిక, పాదార్థిక మద్దతును కూడగట్టడంలో ఎన్‌డిఎఫ్ విజయం సాధించింది.

1981లో ఎన్‌డిఎఫ్ సెక్రటేరియట్ ఏర్పడింది. 1984లో మొత్తం విసయాస్ ప్రాంతానికి చెందిన ఎన్‌డిఎఫ్ సెక్రటేరియట్ ఏర్పడి, అది పానే, నెగ్రోస్, సమర్ దీవుల్లో ఎన్‌డిఎఫ్ సెక్రటేరియట్‌లను ఏర్పర్చింది.

1982లో ఎన్‌డిఎఫ్ నూతన కటిపునాన్ ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించి తన మిత్ర సంస్థలకు, ఇతర ప్రగతిశీల సంస్థలకు పంపిణీ చేసింది. 1985 ఆరంభం నాటికి ఇది దేశ, విదేశాల్లో విస్తృతంగా ప్రచారమైంది. 1983లో బెనిగ్నో అక్వినో హత్యానంతరం మునుపెన్నడూ లేని విధంగా దేశవ్యాప్తంగా ప్రజా నిరసనలు వెల్లువెత్తాయి. జాతీయ ప్రజాస్వామిక ఉద్యమం పెద్ద ముందంజ వేసింది. నూతన ప్రజా సంస్థలు, ఐక్యసంఘటనలు, సెక్షనల్ (సెక్టోరియల్), బహుళ సెక్షనల్ సంస్థలు, అనేక రూపాలలో బహిరంగ ఉద్యమాలు, లాంగ్‌మార్చ్‌లు, పెద్ద ప్రదర్శనలు ముందుకు వచ్చాయి. ఈ విధంగా బహిరంగ ఉద్యమాలు సాయుధ పోరాటంతో సమైక్యం కావడంతో 1983-86 కాలంలో భారీ వెల్లువలు చోటు చేసుకున్నాయి.

సామాజిక పరిస్థితులు వేగంగా క్షీణించడం, పాలకవర్గాలలో వైరుధ్యాలు తీవ్రతరం కావడం, ప్రజాయుద్ధం అన్ని వైపుల నుంచి ప్రభుత్వ సాయుధ బలగాలపై తీవ్రమైన దెబ్బలు తీయడం, సెనేటర్ బెనిగ్నో అక్వినో హత్యకు నిరసనగా పెల్లుబికిన ప్రజా వెల్లువతో ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమం మరింత విస్తృతమయ్యింది. ఒక వేయికి పైగా ప్రజాసంఘాలు ఒకే వేదిక మీద వచ్చి 1985 మే నెలలో బయాన్ (నూతన దేశభక్తయుత కూటమి) అనే ఐక్యసంఘటనను ఏర్పాటు చేశాయి. ప్రధానంగా ఇది కార్మికులు, రైతాంగం సహా అత్యధిక పీడిత వర్గాలకు చెందినవారి దృఢసంకల్పం, బలం మీద ఆధారపడి పనిచేసింది. ఇది మహిళలు, యువత, విద్యార్థులు, పట్టణ పేదలు, జాతీయ మైనారిటీలు, చర్చి, కార్మికులు, టీచర్లు, వృత్తిపరమైన నిపుణులతో కలిసి సుమారు 10 లక్షలకు పైగా సభ్యత్వం కలిగి ఉండింది. ఇది జాతీయ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం కోసం పోరాడింది. పాలకవర్గాల్లోని కొన్ని సెక్షన్లు కూడా ఇందులో భాగమయ్యాయి. చివరకు పాలకవర్గాల అత్యంత బలమైన సాధనం అయిన సైన్యంలో కూడా తిరుగుబాటు వచ్చింది. ప్రజల నిరసన



కార్యకర్తలను సైతం హత్య గావించే దాని విధానంలో ఎటువంటి తేడా లేదు. తమ ఫాసిస్టు నేరాలను చట్టబద్ధమైన చర్యలుగా సమర్థించుకునేందుకు చట్టాల్లో వుండే లొసుగులను ఫిలిప్పైన్స్ సైన్యం బాజాప్తుగా వినియోగించుకుంటోంది. వాళ్లు విప్లవ, ప్రజాస్వామిక ఉద్యమ శక్తులకు వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యాలను పుట్టిస్తున్నారు లేదా సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారు; ఒక క్రిమినల్ కేసు తర్వాత మరొక కేసు మోపుతున్నారు; అవినీతిమయమైన కోర్టుల, లాయర్ల అస్త్రాగారంలోని ఇతర పద్ధతులెన్నిటినో వినియోగిస్తున్నారు. చిత్రహింసలకు, బెదిరింపులకు, ఒత్తిడికీ పాల్పడుతున్నారు.

ఒప్లాన్ బయనిహాన్ ప్రత్యేక లక్షణం ఏమిటంటే, అది పౌర-సైనిక ఆపరేషన్ల (సిఎంఓ) పాత్ర మీద ప్రత్యేకంగా కేంద్రీకరిస్తున్నది. ఇందులో పౌర ఏజెన్సీలను, పౌర సంఘాలను, ఎన్‌జిఓలను, ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను, చర్చికి సంబంధించిన వాళ్లను, మాస్ మీడియా (ఎలక్ట్రానిక్, ప్రింట్)ను, సమాజంలోని ఇతర రంగాలను పెద్దయెత్తున భాగస్వామ్యం చేస్తున్నది. విప్లవ వ్యతిరేక ప్రచారాన్ని, మానసిక యుద్ధ ఆపరేషన్లను తీవ్రతరం చేస్తున్నది. తద్వారా ఎన్‌పిఏను, విప్లవ సంఘాలను అన్ని రకాలుగా ఒత్తిడికి, భయానికి గురిచేసి ఒంటరి చేసి లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నది. చట్టపరంగానే దాడులు నిర్వహిస్తున్నానని చెప్పుకుంటూ ఫిలిప్పైన్స్ సైన్యంపై ఉన్న మచ్చలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నది. సిఎంఓ ఆపరేషన్లకు, ఇంటెలిజెన్స్‌కు అధిక ప్రాధాన్యత నిస్తూ తగిన సమాచారంతో సైనిక దాడులు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా అది ప్రతీఘాతుక సంస్థలను (పౌర సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు, బారియో రక్షణ వ్యవస్థ, సెక్టార్ రక్షణ వ్యవస్థ) స్థాపిస్తున్నది; విస్తృతమైన ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను (బారియో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, టెక్నికల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, స్కూల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, ఫ్యాక్టరీ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఇత్యాది) ఏర్పరుస్తున్నది; ప్రజా సభలను, కమ్యూనిస్టు వ్యతిరేక ర్యాలీలను, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని, చట్టబద్ధ దాడులను నిర్వహించడం, జీవనోపాధి పథకాలను ప్రారంభించడం మొదలైనవి చేస్తున్నది. కమ్యూనిస్టు వ్యతిరేక, విప్లవ ప్రతీఘాతుక ప్రచారం కోసం రేడియో-టి.వి. ప్రసారాలకు, ఆడియో-వీడియో ప్రదర్శనలకు, సినిమాల నిర్మాణానికి పెద్దయెత్తున పూనుకుంటున్నది.

నగరాలలో, ప్రధానంగా విప్లవ, ప్రగతిశీల సంఘాలచే ప్రభావితమైనవని పరిగణించిన ప్రాంతాల (సెక్టార్ల) తుడిచివేత లక్ష్యంగా సిఎంఓ బెటాలియన్ల ఆధ్వర్యంలో తెల్ల ప్రాంతాల తుడిచివేత ఆపరేషన్లు (White Area Clearing Operations - అంటే దోపిడి పాలకవర్గాల అధీనంలోని నగరాలు, పట్టణాలు, మైదానాలలో విప్లవ శక్తులను తుడిచిపెట్టే ఆపరేషన్లు నిర్వహిస్తున్నది. నగరాలలో సిఎంఓ ఆపరేషన్ల లక్ష్యం - విప్లవ, ప్రగతిశీల పార్టీలను, సంఘాలను బహిర్గతం చేసి, వేరుచేసి, అణచివేయడం; విప్లవ, ప్రగతిశీల ప్రచారాన్ని, పోరాటాలను, ప్రజల భాగస్వామ్యంతో జరిగే చర్యలను నియంత్రించడం, విప్లవ ప్రతీఘాతుక సంఘాలు, కార్యకలాపాలలోకి సెక్టార్లను

విభజించే-మోసపుచ్చే ఎత్తుగడల ద్వారా ప్రజా పునాదిని ధ్వంసం చేయడం మీద కేంద్రీకరిస్తున్నది. ప్రభుత్వ సైనిక-పోలీసు బలగాలు గెరిల్లా యూనిట్లను, పార్టీ క్యాడర్లను, సభ్యులను, ప్రజా మిలీషియాను, ప్రజాసంఘాల నాయకులను, కార్యకర్తలను కంబాట్ ఆపరేషన్ల ద్వారా గుర్తించి వారిపై కేంద్రీకరించి దాడి చేయడానికి లేదా అపహరించడానికి, చంపడానికి, జైలులో బంధించడానికి లేదా విప్లవ ద్రోహులుగా మారే విధంగా ఒత్తిడి చేయడానికి నిఘా ఆపరేషన్లను కేంద్రీకరిస్తున్నాయి. ఫుల్‌టైం గెరిల్లా యూనిట్లను ధ్వంసం చేయడానికి 'నిరంతరం వెంటాడడం-అణచివేత' (relentless pursuit and repression) మీద కంబాట్ ఆపరేషన్లు కేంద్రీకరిస్తున్నాయి.

క్రమంగా శక్తిని తగ్గించడం (gradual constriction) కోసం ఒక్కో గెరిల్లా ఫ్రంటుకు బ్రిగేడ్ స్థాయిలో ఆపరేషనల్ కమాండ్ వుండే విధంగా ఒకటి నుంచి రెండు శత్రు బెటాలియన్లు మోహరించడం, తుడిచిపెట్టడం-పట్టుకోవడం-సంఘటితం (క్లియర్-హోల్డ్-కన్సాలిడేట్ అండ్ డెవలప్) చేసి అభివృద్ధి చేయడం అనే ఎత్తుగడలను, పద్ధతులను కొనసాగిసున్నారు. సెంట్రల్ లూజాన్‌లో 'ఒప్లాన్ బంటే లాయ' అనుభవంపై ఆధారపడిన కౌగర్ (Caugar) 69 ఐబి ఎర్ర ప్రాంతాల తుడిచివేత ఆపరేషన్లు దీనికి నమూనా. మూడు రకాల ప్రాంతాల మీద ఆధారపడి యుద్ధరంగాన్ని మలుచుకోవడం మీద ఇది కేంద్రీకరిస్తున్నది : ఫిలిప్పైన్స్ సైన్యం ఆధ్వర్యంలో గెరిల్లా బేస్ ప్రాంతాలలో తీవ్రస్థాయిలో కంబాట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. దీనిని కీ-హోల్ అప్రోచ్ అని పిలుస్తున్నారు. గెరిల్లా జోన్లలో గెరిల్లా యూనిట్లను వెంటాడుతూ వాటిని ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ ఉన్న ప్రాంతంలోకి నెట్టి అక్కడ వాటి నివాస స్థలాన్ని వెతికి పట్టుకొని పథకం ప్రకారం వాటిపై దాడులు నిర్వహిస్తున్నారు. వీటిని తీవ్రస్థాయిలో ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు జరిగే ప్రాంతాలు అంటున్నారు; ఫిలిప్పైన్స్ సైన్యపు ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు బలహీనంగా ఉన్న విస్తరణ ప్రాంతాలలో ఎన్‌పిఏ విస్తరణను అడ్డుకోవడానికి కంబాట్, ఇంటెలిజెన్స్ ఆపరేషన్లను కొనసాగిస్తున్నారు.

శాంతి కోసం పాటుపడతానని ఫిలిప్పైన్స్ సైన్యం చెప్పుకోవడం అంతా పైపై ప్రదర్శన కోసమే. అది విప్లవకర, ప్రగతిశీల సంఘాలను ధ్వంసం చేసేందుకు, విప్లవ, ప్రగతిశీల భావాల ప్రభావం ఉన్న భూభాగాల, రంగాల తుడిచివేతకు తెల్ల బీభత్సాన్నీ, ఫాసిస్టు అణచివేతనూ ప్రయోగిస్తూనే, మానవ హక్కులను గౌరవిస్తున్నట్లుగా, అందుకోసం పాటుపడుతున్నట్లుగా నటిస్తున్నది. విప్లవోద్యమాన్ని, ప్రగతిశీల ఉద్యమాలను, వీటితో పాటుగా స్వతంత్రంగా సంఘటితమవుతూ, సమిష్టి కార్యాచరణ ద్వారా, చర్యల ద్వారా ప్రతిఘటించే సాధారణ ప్రజానీకాన్ని తప్పుడుగా చిత్రీకరించి, వారిని క్రూరమైనవారిగా, నేరస్థులుగా ముద్రవేసి, వాటిని రాజ్యం చేపట్టిన ఫాసిస్టు హింసకు తగిన టార్గెట్లుగా చూపించేందుకు అన్ని విధాలా అది పూనుకుంటోంది. అజ్ఞాత ఉద్యమానికి సంబంధించి మాత్రమే కాక, చట్టబద్ధ ప్రగతిశీల సంఘాలకు సంబంధించిన నాయకులను,



సాధారణ తిరుగుబాటు రూపాన్ని తీసుకోవడం, అనేక మంది అభివృద్ధి నిరోధకులలో సైతం అసంతృప్తి పెరగడం, మార్కోస్ పాలనకు అమెరికా బహిరంగంగా మద్దతు ఉపసంహరించుకోక తప్పక పోవడం పరిస్థితిని చరమ దశకు చేర్చాయి. ఫలితంగా 1986 ఫిబ్రవరిలో మార్కోస్ నియంతృత్వం కుప్పకూలింది.

1980ల మొదట్లో పెరుగుతున్న అనుకూల పరిస్థితులు, విప్లవ పోరాటం వేగంగా ముందుకు పోవడంతో పార్టీ నాయకత్వం త్వరిత విజయం గురించిన భ్రమలలో కొట్టుకుపోయింది. ముఖ్యంగా సైనిక దుస్సాహసికవాదం, పట్టణ తిరుగుబాటుతత్వంతో కూడిన అతివాద పంథా ప్రభావం పెరగడం వల్ల, ఆ తర్వాత మిండనావో, ఇంకా ఇతర ప్రాంతాలలో పార్టీతో పాటు విప్లవ సంస్థలలో శతృఏజెంట్లు చొరబడ్డారనే స్వీయాత్మక అతి అంచనాల వల్ల శతృఏజెంట్ల చొరబాటు వ్యతిరేక ఉన్మాదం (యాంటీ ఇన్‌ఫిల్ట్రేషన్ హిస్టీరియా) (Kampanyang Ahos), పెత్తందారీ ధోరణులు పెరగడం వల్ల విప్లవ శక్తుల పురోగమనం ఆగిపోయింది. శత్రువు ఎత్తుగడలను ఎన్‌పిఏ తిప్పికొట్టలేకపోయింది. ఫలితంగా తీవ్ర నష్టాలకు గురైంది. నిజానికి, ఆ సమయంలో ప్రతీఘాతక సాయుధ బలగాలతో పోల్చుకుంటే ప్రజాయుద్ధం వ్యూహాత్మక ఆత్మరక్షణ దశలోనే ఉండింది.

అదే కాలంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఫాసిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజల పోరాటం వివిధ రూపాలలో తీవ్రతరమైంది. పార్టీ ప్రజాయుద్ధ పంథా నుంచి పక్కకు పోవడం వల్ల జరిగిన నష్టాన్ని ఈ పోరాటం కొంత వరకూ భర్తీ చేసింది.

మార్కోస్ తర్వాత కొరజాన్ అక్వినో అధికారంలోకి వచ్చింది. వెంటనే ఆమె ఎన్‌డిఎఫ్‌తో చర్చలు జరిపి 1987లో కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొంది. తాత్కాలికంగా 60 రోజుల కాల్పుల విరమణ జరిగింది. కాని, అనతికాలంలోనే ప్రభుత్వం మెండియోలా ఊచకోత (Mendiola massacre)కు పాల్పడి, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి అతి పెద్ద క్రూరమైన అణచివేత క్యాంపెయిన్‌ను ఆరంభించింది.

ఆకర్షణీయమైన ప్రజాస్వామిక నినాదాలతో అధికారంలోకి వచ్చిన కొరజాన్ అక్వినో ప్రభుత్వం విప్లవ శక్తులకు, ప్రజలకు వ్యతిరేకంగా 1987 నుంచి 'సంపూర్ణ యుద్ధం', 'క్రమక్రమంగా నిర్మాణం' అనే విధానాన్ని అవలంబించింది. 1987 మధ్యలో 'ఒప్లాన్ రెడ్ బస్టర్', 1988లో 'ఒప్లాన్ డెల్టా బస్టర్'ల ద్వారా పార్టీకి, ఎన్‌పిఏకి భారీ నష్టాలు కలిగించింది.

కొరజాన్ అక్వినో అనంతరం అధికారంలోకి వచ్చిన రామోస్ ప్రభుత్వం 1988 నుంచి 1998 వరకు 'ఒప్లాన్ లంబట్ బిటగ్-1, 2, 3, 4' అనే పేర్లతో వరుస అంతర్గత భద్రతా ఆపరేషన్లు (ఇంటర్నల్ సెక్యూరిటీ ఆపరేషన్లు-ఐఎస్‌ఓ) కొనసాగించింది. ఇవన్నీ అమెరికా నిర్దేశిత 'తక్కువ తీవ్రత కలిగిన యుద్ధ'(ఎల్.ఐ.సి.) వ్యూహానికి అనుగుణంగా ఒక పక్క మానసిక యుద్ధ ఎత్తుగడలను అనుసరిస్తూ, మరో పక్క క్రూరమైన సాయుధ దాడులు సాగించాయి. 'క్లియర్-హోల్డ్-కన్సాలిడేట్' (తుడిచిపెట్టు-అధీనంలోకి తీసుకో-సంఘటితం చేయి) ఎత్తుగడను

అమలు చేశాయి. అల్‌సా మస, పులహన్, పుటియన్, డెకొలొరెస్ వంటి రహస్య హంతక దళాలు ఏర్పడ్డాయి. ఇవి ఆ తర్వాత సివిల్ వలంటరీ ఆర్గనైజేషన్ (సివిఒ), సిటిజెన్స్ ఆర్మ్‌డ్ ఫోర్స్ జియోగ్రాఫికల్ యూనిట్ (సిఎఎఫ్‌జియు)గా రంగు మార్చుకున్నాయి. దేశవ్యాప్తంగా ఫాసిస్టు బీభత్సం తాండవమాడింది. ఇది క్రమంగా అప్రకటిత మార్షల్ లాకు దారితీసింది. మార్కోస్ నియంతృత్వం పట్ల వ్యతిరేకతతో ప్రారంభంలో కొరజాన్ అక్వినో పాలన పట్ల ప్రజలలో భ్రమలు ఏర్పడినప్పటికీ త్వరలోనే అది ప్రజల నుంచి వేరుపడి పోయింది. అది వ్యూహాత్మకంగానే విప్లవోద్యమాన్ని ధ్వంసం చేయాలనుకున్నా అందులో విఫలమైంది.

1986లో దక్షిణ లూజాన్‌లో ఎన్‌డిఎఫ్ కార్యక్రమాలు ప్రారంభించి, దక్షిణ టగలాగ్ రీజియన్‌లో రెండు మున్సిపల్ కౌన్సిళ్లను స్థాపించింది. 1986 చివరిలో, 1987 ప్రారంభంలో రీజినల్ కౌన్సిళ్లు ఏర్పడ్డాయి. తర్వాత అన్ని ప్రజాసంఘాలు తిరిగి కాంగ్రెస్‌లు జరుపుకొని క్రియాశీలమయ్యాయి. ఇలా 1980ల చివరి నాటికి ఎన్‌డిఎఫ్ విప్లవ శక్తుల మధ్య తిరిగి ఐక్యతను తీసుకురాగలిగింది. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులతో సంబంధాలు మరింత అభివృద్ధి చేసుకొని, కొన్ని విదేశీ ప్రభుత్వాలతో, వివిధ ఇంటర్‌స్టేట్ (అంతర్జాతీయ) సంస్థలతో సంబంధాలను ఏర్పర్చుకుంది.

1990 జూలైలో ఎన్‌డిఎఫ్ జాతీయ కాంగ్రెస్ జరిగింది. అందులో అది ప్రధాన విప్లవ సూత్రాలకు, ఐక్యసంఘటనపై పార్టీ పాలసీకి అనుగుణంగా, అది సాధించిన విజయాలు పునాదిగా, ఐక్యసంఘటన విషయంలో ఉన్న తప్పుడు భావాలకు వ్యతిరేకంగా సూత్రబద్ధ విమర్శపై ఆధారపడి కార్యక్రమం, నిబంధనావళిలను ఆమోదించింది. జాతీయ కౌన్సిల్‌ను, సెక్రటేరియట్‌ను ఎన్నుకుంది.

ఎన్‌డిఎఫ్ ప్రత్యేకించి మున్సిపల్ స్థాయి నుంచి పైకి రాజ్యాధికార అంగాల సన్నాహక శక్తిగా, నిర్మాణ రూపంగా పనిచేసింది. ఎన్‌డిఎఫ్ కాన్ఫరెన్స్‌లు, కౌన్సిళ్లు ప్రజల ప్రజాస్వామిక అధికార అంగాల ఆవిర్భావానికి మార్గం సుగమం చేశాయి. అంతేకాని, ఎన్‌డిఎఫ్ అనేది ప్రజా ప్రభుత్వం కాదు. అటువంటి ప్రభుత్వ స్థాపనకు అది సన్నాహక శక్తిగా ఉండింది. అలాంటి ప్రజా ప్రభుత్వం తరఫున అధికారికంగా కొన్ని విధులను నిర్వహించింది. అది విప్లవోద్యమానికి, ప్రజా రాజ్యాధికార అంగాలకు ప్రాతినిధ్యం వహించింది. జాతీయ, ప్రజాస్వామిక హక్కులను, విశాల ప్రజారాశుల ప్రయోజనాలను గొప్పగా ఎత్తిపడుతూ వాటిని పరిరక్షించింది. ఎన్‌డిఎఫ్ జాతీయంగా, సామాజికంగా అన్ని ప్రధాన రంగాలలోని అన్ని ప్రధాన సమస్యలపై, విదేశీ గుత్త పెట్టుబడిదారీ శక్తులకు, స్థానిక అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా ఆందోళనలను తీవ్రతరం, విస్తృతం చేయడంలో రహస్య ప్రజా సంఘాలను-బహిరంగ ప్రజాస్వామిక శక్తులను ఉత్తేజపరిచింది. అమెరికా సైనిక బేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలను మేల్కొల్పడం, సమీకరించడం, సంఘటితపరచడంలో ఎన్‌డిఎఫ్ కీలక పాత్ర పోషించింది. తద్వారా దేశవ్యాప్తంగా అది విశాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తూ 1990-1992లలో ప్రభుత్వంతో శాంతి చర్చలలో పాల్గొంది. హేగ్ డిక్లరేషన్ (సెప్టెంబర్



క్యాంపెయిన్లను శుద్ధ 'శాంతి-అభివృద్ధి' ఆపరేషన్లుగా చూపుతూ, ఏకకాలంలో సాగే ముప్పేట (కంబాట్, ఇంటలిజెన్స్, పౌర-సైనిక) ఆపరేషన్లను కప్పిపెడుతోంది.

అయితే, కొత్త రాజ్యపు భద్రతకు కమ్యూనిస్టుల నుంచి ఎదురవుతున్న ముప్పును ఓడించడానికి 'ఒప్లాన్ బయనిహాన్' ముప్పేట దాడులు చేయడంపై కేంద్రీకరిస్తుందని ప్రకటించడం ద్వారా దాని అసలు రంగు బహిర్గతమైపోయింది. ఈ దాడి క్యాంపెయిన్లలో కంబాట్, నాన్-కంబాట్ (ఇంటెలిజెన్స్, పౌర-సైనిక) ఆపరేషన్లను సమన్వయించి నడుపుతున్నారు. ప్రజలను మోసం చేసేందుకు, విప్లవోద్యమాన్ని దెబ్బతీసేందుకు, విప్లవ ప్రతీఘాతుక యుద్ధంలో పౌర ఏజెన్సీల, సంస్థల సమీకరణను విస్తరించేందుకు, ఫిలిప్పైన్స్ సైన్యం పట్ల వ్యతిరేకతను తొలగించేందుకు ఈ రెంటిని ప్రయోగిస్తున్నారు. నాన్‌కంబాట్ సైనిక ఆపరేషన్ల లక్ష్యం ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయటం, కంబాట్ ఆపరేషన్లకు తగిన సమాచారం అందించడం.

'ఒప్లాన్ బయనిహాన్', తాను శాంతికి అనుకూలమనీ, ఇది కూడా న్యాయంతో కూడినదనీ చెప్పుకుంటున్నది. కాని, దీని వెనుక శాంతికి సంబంధించిన ఎటువంటి పథకంతో కూడిన ఎజెండా అనేది కనపడదు. జాతీయ ప్రజాస్వామిక వేదిక (ఎన్‌డిఎఫ్)తో శాంతి చర్చలకు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ప్రచారంలో, మానసిక యుద్ధంలో పైచేయి సాధించాలని ప్రయత్నించడం, ఎన్‌డిఎఫ్ లొంగిరావాలని డిమాండ్ చేయడం తప్ప, వీటిని మించి బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ఏదైనా చేయాలని ఆశిస్తుందనడానికి లేదా అందుకు సిద్ధంగా ఉందనడానికి ఎటువంటి సూచనా ఇప్పటి వరకూ లేదు. శాంతి చర్చలలో నిజంగా నిర్ణయాత్మక పాత్ర వహించే అధికారులంతా (బ్యూరాక్రాట్లు) కమ్యూనిస్టుల పట్ల విషం కక్కేవారూ, విప్లవోద్యమమంటే ఏమాత్రం గౌరవం లేనివారూనూ.

నిజానికి బెనిగ్నో అక్వినో ప్రభుత్వం 'ఒప్లాన్ బయనిహాన్' ద్వారా గ్రామీణ-పట్టణ ఎర్ర-తెల్ల ప్రాంతాల తుడిచివేత ఆపరేషన్లు తీవ్రతరం చేస్తూ, వాటిని ఎడతెరిపి లేకుండా కొనసాగించడంపై కేంద్రీకరిస్తున్నది.

బెనిగ్నో అక్వినో ప్రభుత్వం సైనిక-పోలీసు, పౌర యంత్రాంగాలను కేంద్రీకరించి గ్రామీణ ప్రాంతాలలో, పార్టీని, ప్రజాసైన్యాన్ని ధ్వంసం చేసేందుకు, వాటికి ప్రజాపునాది, ప్రజల మద్దతు లేకుండా చేసేందుకు, వాటి పోరాట సామర్థ్యాన్ని, పోరాటకాంక్షను దెబ్బతీసేందుకు గెరిల్లా ఫ్రంట్‌లలో-గెరిల్లాజోన్లలో-గెరిల్లా బేసులలో పెద్దఎత్తున 'వెతుకు-బీభత్సం సృష్టించు' (scour and wreak havoc) ఆపరేషన్లు కొనసాగిస్తున్నది. 'శాంతి మరియు అభివృద్ధి టీం ఆపరేషన్ల' (Peace and Development Team Operations)లో తెల్ల బీభత్సాన్ని సృష్టించడం (అపహరణలు, చిత్రహింసలు, హత్యలు, ఇన్‌ఫార్మర్లుగా మారే విధంగా ఒత్తిడి చేయడం, నిఘా పెట్టడం, విప్లవ ప్రతీఘాతుక సంస్థలలో చేర్పించడం) ద్వారా, మానసిక ఆపరేషన్లు,

## “ఒప్లాన్ బయనిహాన్”

అమెరికా సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష, పరోక్ష నిర్దేశాలకు అనుగుణంగా ఫిలిప్పైన్స్ తొలి అధ్యక్షుడు రోక్జాస్ నుంచి గ్లోరియా అర్రోయో వరకూ తొత్తు పాలకవర్గ ప్రభుత్వాలు సిపిపి నాయకత్వంలో సాగుతున్న విప్లవోద్యమం తమ దోపిడి వ్యవస్థకు ముప్పుగా పరిణమించిందని భావించి, ఈ ఉద్యమాన్ని సమూలంగా నాశనం చేసే లక్ష్యంతో నిరంతరాయంగా అనేక 'అంతర్గత భద్రతా ఆపరేషన్ల' (అణచివేత ఆపరేషన్లు)ను సాగిస్తూనే వచ్చాయి. వీటన్నింటినీ సిపిపి నాయకత్వంలో ఎన్‌పిఏ ఓడించి ప్రజాయుద్ధాన్ని ఉన్నతస్థాయికి పురోగమింపజేసింది. సామ్రాజ్యవాద దోపిడి, పీడన, అదుపుకూ, అర్ధవలస, అర్ధవలస భూస్వామ్య వ్యవస్థకూ గోరికట్టేందుకు కార్మికవర్గ (సిపిపి, ఎన్‌పిఏ, ఎన్‌డిఎఫ్‌ల) నాయకత్వంలో ఫిలిపినో ప్రజలు విప్లవ పథంలో పురోగమించడం అర్రోయో స్థానంలో అధికారంలోకి వచ్చిన అమెరికా తొత్తు బెనిగ్నో అక్వినో ప్రభుత్వానికి ఏమాత్రం మింగుడు పడని విషయంగా మారింది. ఫిలిప్పైన్స్ విప్లవం మరింత బలపడితే తమ దోపిడి ప్రయోజనాలకు చెల్లుచీటి మిగులుతుందని అమెరికా సామ్రాజ్యవాదం, దాని తొత్తు పాలకవర్గాలు భీతిల్లుతున్నాయి. అవి ప్రజలను మోసగించి విప్లవోద్యమాన్ని దెబ్బతీసేందుకు, విప్లవోద్యమంపై బురదజల్లుతూ వెనకబాటుతనానికి, పేదరికానికి, ఇతర సామాజిక సమస్యలకు కమ్యూనిస్టుల హింసే కారణమని కుట్రపూరితంగా దుష్ప్రచారానికి దిగాయి. అవి ఫిలిపినో విప్లవోద్యమాన్ని, ప్రజలను క్రూరంగా అణచివేసే లక్ష్యంతో అమెరికా కౌంటర్ ఇన్‌సర్జెన్సీ గైడ్‌ను అనుసరిస్తూ మరో విస్తృత, బహుముఖ దాడి, సంపూర్ణ విప్లవ ప్రతీఘాతుక యుద్ధం అయిన 'ఒప్లాన్ బయనిహాన్'కు పూనుకున్నాయి.

'ఒప్లాన్ బయనిహాన్' అనేది 'ప్రజల్ని కేంద్రంగా చేసుకున్న వ్యూహం' అని, మానవ భద్రతా ఆపరేషన్ల చట్రం లోపల సాగే కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఆపరేషన్లనీ ఢంకా భజాయించుకున్నది. ఇది (ఒప్లాన్ బయనిహాన్) శాంతిని స్థాపించడంలో, కంబాట్ ఆపరేషన్లను తగ్గించడంలో, బెనిగ్నో అక్వినో ప్రభుత్వం చేపట్టిన విప్లవ ప్రతీఘాతుక విధానానికి – మంచి పాలన, మౌలిక సేవల కల్పన, ఆర్థిక పునర్నిర్మాణం, స్థిరమైన అభివృద్ధి, భద్రతా రంగ సంస్కరణలకు – అనుగుణంగా వ్యవహరించడంలో తన నిబద్ధతకు రుజువుగా ఇది 'నాన్ కంబాట్' సైనిక ఆపరేషన్ల పాత్రను బలోపేతం చేసి విస్తరిస్తుందని, ఇవి పౌర–సైనిక ఆపరేషన్లు (సిఎంఓ), అభివృద్ధి కార్యకలాపాలతో కూడుకొని ఉంటాయని చెబుతున్నది.

నిజానికి, 'ఒప్లాన్ బయనిహాన్'కూ, 'ఒప్లాన్ బంటే లాయ–1, 2'లకూ, ఫిలిప్పైన్స్ సైన్యం అమలు చేసిన మునుపటి దాడి క్యాంపెయిన్లకూ మధ్య మౌలిక లేదా గుణాత్మకమైన తేడా అంటూ ఏమీ లేదు. తేడా ఏమిటంటే, పాత ఒప్లాన్‌కు కొత్త ముసుగు తొడిగింది. శాంతి–అభివృద్ధి–మానవ హక్కుల కోసం భారీస్థాయిలో రూపొందించిన పథకంగా దీనిని వూరూవాడ ప్రచారం చేస్తోంది. అది 'శాంతి గెలుచుకోవడం' అనే నినాదాన్ని ప్రచారం చేస్తూ, క్రూరమైన సైనిక అణచివేత



1, 1992)పై ఇరుపక్షాలు సంతకాలు చేసి చర్చలు కొనసాగించేందుకు అంగీకరించాయి. ఎన్‌డిఎఫ్, దాని మిత్ర సంస్థలు నూతన ప్రజాస్వామిక విప్లవ సాధారణ పంథాకు దృఢంగా కట్టుబడి ఉన్నాయి. జాతీయ విముక్తి, ప్రజాస్వామ్యం కోసం సాగుతున్న ప్రజా పోరాట లక్ష్యాన్ని సాకారం చేయడం ద్వారానే న్యాయమైన, నిలకడైన శాంతి సాధ్యమవుతుంది. ప్రభుత్వం 'పూర్తిస్థాయి యుద్ధాన్ని', క్రూరమైన అణచివేత విధానాన్ని కొనసాగించేందుకు శాంతి నినాదాన్ని ఉపయోగించుకోవడాన్ని ఎన్‌డిఎఫ్ ప్రతి సందర్భంలోనూ విమర్శించింది. నిజమైన చర్చలు జరగాలంటే తటస్థంగా ఉండే ఏదేని విదేశంలో, మూడవ పక్షంగా ఏదేని విదేశ ప్రభుత్వం లేదా అంతర్జాతీయ సంస్థ సమక్షంలో జరగాలనే వైఖరికి ఎన్‌డిఎఫ్ దృఢంగా కట్టుబడి ఉంది. ఫిలిప్పైన్స్‌లోనూ, అంతర్జాతీయంగానూ ఎన్‌డిఎఫ్, దాని మిత్ర సంస్థలు చేపట్టిన వైఖరులు, చర్యలు, వహించిన ప్రాతినిధ్యాలు విప్లవోద్యమ పురోగమనానికి గొప్పగా తోడ్పడ్డాయి. ఎన్‌డిఎఫ్ నిర్మాణమైనప్పటి నుంచి అది సాధించిన ఈ విజయాలన్నీ విప్లవ క్యాడర్ల, కార్యకర్తల, ప్రజల కఠోర శ్రమ, ఆందోళనలు, త్యాగాల వల్లనే సాధ్యమయ్యాయి.

ఇది ఇలా ఉండగా సిపిపి నాయకత్వంలో 1988 చివరి భాగంలో తప్పుల వల్ల, పెడధోరణుల వల్ల తీవ్ర నష్టాన్ని పొంది ఉద్యమం వెనకడుగు వేసింది. పార్టీ నాయకత్వంతో పాటు స్వీయాత్మక శక్తుల్ని పెద్దెత్తున కోల్పోయింది. పార్టీ, ఎన్.పి.ఏ., ప్రజాసంఘాలు–ప్రజాపునాది గణనీయంగా బలహీనపడ్డాయి. పోరాట ప్రాంతాలు కుంచించుకు పోయాయి. తప్పుడు అతివాద పంథాకు వ్యతిరేకంగా పోరాడుతూ విప్లవ శక్తులు సాయుధ పోరాట మార్గంలో గట్టిగా నిలబడ్డాయి. 1992లో మహత్తర దిద్దుబాటు ఉద్యమాన్ని చేపట్టి రెండు పంథాల మధ్య పోరాటాన్ని లోతుగా నిర్వహించడం ద్వారా నాయకత్వంతో పాటు పార్టీని బలోపేతం చేసుకోవడం, ఎన్.పి.ఏ.ని బలోపేతం చేసుకోవడం, దాన్ని ప్రజలతో సమైక్యం చేయడం, ప్రజాసంఘాలను, ఎన్.డి.ఎఫ్.ని విస్తృతం చేసుకోవడం, ప్రజాపునాదిని పెంపొందించుకోవడం–పటిష్టం చేసుకోవడం, తమ దేశ ప్రజలను అమెరికా సామ్రాజ్యవాదానికీ, స్థానిక తొత్తు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా శక్తివంతంగా పోరాటాల్లోకి దించడం మొదలైనవాటి ద్వారా తప్పుడు పంథా వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చుకుంటూ, క్రమక్రమంగా మరింత శక్తివంతం కావడానికి ప్రయత్నాలు కొనసాగించారు. సైద్ధాంతిక, రాజకీయ పొరపాట్ల వల్ల దేశ సామాజిక పరిస్థితుల పట్ల, వర్గ వైరుధ్యాల పట్ల తప్పుడు అంచనాలకు రావడం, స్వీయబలాన్ని అతిగా అంచనా వేసుకొని తప్పుడు ఎత్తుగడలు వేసుకోవడం వంటి పొరపాట్లు చేశారు. సాధారణ రాజకీయ పంథాని, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాని దృఢంగా అంటిపెట్టుకొని ఈ పొరపాట్లను సరిదిద్దుకున్నారు. తద్వారా పురోగమించడానికి అవసరమైన ప్రాతిపదికనేర్పరచుకొని క్రమంగా విజయాలు సాధించారు. అందుకు బాధ్యులైన వారి మీద పోరాటం సాగించారు. మొండిఘటాలను, రెనగేడ్లను, అవకాశవాదులను పార్టీ నుండి ఏరిపారేసి సమస్త విప్లవ శక్తులను సమైక్యం చేసి దిద్దుబాటును విజయవంతం చేశారు. దేశవ్యాప్తంగా ప్రజాపునాది

విస్తరిస్తూ, బలోపేతం చేస్తూ విప్లవ శక్తుల శక్తి సామర్థ్యాలకు, అనుకూల పరిస్థితులకు అనుగుణంగా గెరిల్లా యుద్ధాన్ని, ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేశారు. 1998-99 నాటికి రెండవ మహత్తర దిద్దుబాటు ఉద్యమాన్ని విజయవంతంగా ముగించుకోవడంతో పార్టీ, ఎన్‌పిఏ, మొత్తం విప్లవోద్యమం గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. తమ శక్తిసమర్థతల కనుగుణంగా సాయుధ వ్యవసాయ విప్లవం కేంద్రంగా ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేశారు.

అధ్యక్షుడిగా జోసఫ్ ఎస్ట్రాడా అధికారంలోకి వచ్చిన తర్వాత 1998 నుండి 2001 వరకూ విప్లవోద్యమంపై 'ఒప్లాన్ మకబయాన్' పేరుతో మరో నిర్బంధ క్యాంపెయిన్ అమలు చేసింది. విప్లవ శక్తులను కోలుకోలేని విధంగా దెబ్బతీసే లక్ష్యంతో ఇది సాగింది. మొదట దక్షిణ టగలాగ్, బైకోల్ ప్రాంతాలపై, తర్వాత ఉత్తర మిండనావోపై కేంద్రీకరించి 'క్లియర్-హోల్డ్-కన్సాలిడేట్ -డెవలప్' ఎత్తుగడను అమలు చేశారు. అయితే విప్లవ ప్రజా సాయుధ ప్రతిఘటనను అణచివేయడంలో ఈ అణచివేత దాడి కూడా విఫలమైంది.



తర్వాత అధ్యక్షురాలు గ్లోరియా అర్రోయో ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదుల నిర్దేశత్వంలో 2001 నుంచి 2010 వరకు 'ఒప్లాన్ బంటే లాయ-1' 'ఒప్లాన్ బంటే లాయ-2' అనే క్యాంపెయిన్ల పేరుతో అణచివేత దాడులకు దిగింది. వీటి లక్ష్యం ఎన్.పి.ఏ.ను ధ్వంసం చేయడం, దానిని శక్తిహీనం గావించడం. ఈ దాడులు ఫిలిపినో ప్రజలపై సాగిన క్రూరత్వానికి, బీభత్సానికి మారుపేరు అయ్యాయి.

కాని, ఎన్‌పిఏ దేశవ్యాప్తంగా సాగించిన ఎత్తుగడల ఎదురుదాడుల ఫలితంగా, ప్రజాఉద్యమం ఫలితంగా 2005 మధ్య నాటికి 'ఒప్లాన్ బంటే లాయ-1' మొత్తంగానే విఫలమైంది. ఈ వైఫల్యాన్ని 2006లో ఫిలిప్పైన్స్ సైన్యం జనరల్ స్టాఫ్ స్వయంగా అంగీకరించింది.

కాని, ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటూ, ఎన్‌పిఏను నాశనం చేయటం కోసం, వ్యూహాత్మకంగా దాన్ని ఓడించటం కోసం పూనుకుంది. అది మరింత తీవ్రమైన, క్రూరమైన స్థాయిలో 'మెరుగుపర్చిన జాతీయ అంతర్గత భద్రత' పేరుతో తన విఫల పథకాన్ని 'ఆపరేషనల్ ప్లాన్ బంటే లాయ-2'గా పునరుద్ధరించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా విప్లవ కార్యకర్తలను



ఒక కంపెనీ స్థాయి బలగాలు, ప్రతి గెరిల్లాజోన్‌కూ ఒక ప్లాటూన్ కేంద్రంగా వుంటూ, ఒక విశాల ప్రాంతాన్ని కవర్ చేసేలా ఇతర ప్లాటూన్లు వుండేలా, గెరిల్లా ఫ్రంటులు కవర్ చేసే జిల్లాల్లో ప్రతి మున్సిపాలిటీకి ఒక ప్లాటూన్ వుండే విధంగా ప్రజాసైన్యం నిర్మాణం సాగుతోంది.

నిర్మాణపరంగా బలమైన ప్రాంతాలలో బారియో, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రాజకీయాధికార నిర్మాణాలు స్థాపించబడుతున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రజలను మేల్కొల్పేందుకు, సమీకరించేందుకు, సంఘటితం చేసేందుకు మెజారిటీ పట్టణాల్లో అనేక రకాల కృషి కొనసాగుతోంది. స్థానికంగానూ, ఉన్నతస్థాయిల్లోనూ ఐక్యసంఘటనలు నిర్మాణమవుతున్నాయి. రిక్రూట్‌మెంట్ గ్రామీణ ప్రాంతాల నుంచి అధికంగా వుంది. పట్టణ ప్రాంతాల నుంచి కూడా రిక్రూట్‌మెంట్ పెరిగింది.

రెగ్యులర్ రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్, తీవ్రస్థాయిలో సాగిన ఎత్తుగడల ఎదురుదాడుల ఫలితంగా ఎన్‌పిఏ ఎర్రపోరాట యోధుల సంఖ్య వేలల్లో పెరిగింది. దాని మనోస్థైర్యం ఉన్నతంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో శత్రు కేంద్రీకృత దాడుల ఫలితంగా తాత్కాలిక ఇబ్బందులు తలయెత్తు తున్నాయి. కాని, శత్రు బలగాలు సాగించే దుర్మార్గమైన చర్యల్ని ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. ఇందుకోసం రైతాంగం, క్రియాశీల కార్యకర్తలు అనివార్యంగానే ప్రజాసైన్యంలో చేరుతున్నారు.



ఎన్‌పిఏ నూతన ప్రజాస్వామిక విప్లవానికి ఇరుసుగా ఉండే నిజమైన భూసంస్కరణలపై వీలైనంత ఎక్కువగా కేంద్రీకరిస్తున్నది. విప్లవానికి ప్రధాన శక్తిగా ఉండే పేద రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికుల్ని మేల్కొల్పుతూ, సమీకరిస్తూ, సంఘటితం చేస్తున్నది. స్థానిక పార్టీ బ్రాంచీలు, రైతాంగ సంఘాలతో సమన్వయించుకుంటూ ఎన్‌పిఏ యూనిట్లు ఈ విధంగా వీలైనన్ని ప్రాంతాల్లో కనీస భూసంస్కరణల కార్యక్రమాన్ని (కౌలు రేటు తగ్గింపు, వడ్డీ వ్యాపార దోపిడి నిర్మూలన, వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపుదల, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ, వ్యవసాయాధారిత ఉత్పత్తులకు ప్రోత్సాహం) చేపడుతుండగా, సాధ్యమైన చోట్ల గరిష్ట భూసంస్కరణల కార్యక్రమాన్ని (భూ ఆక్రమణ, భూస్వాముల నుండి రైతాంగానికి భూములు వాపస్ ఇప్పించడం, ఉచిత భూ పంపిణీ, భూసంస్కరణల లబ్దిదారులకు సాంకేతిక, ఆర్థిక తదితర సహాయాన్ని అందించడం) అమలు చేస్తున్నది. ప్రజల ప్రజాస్వామిక ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా భూసంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేసే రైతాంగానికి ప్రజాసైన్యం అండగా నిలబడుతోంది. రైతాంగంతో సమైక్యమవుతూ సాయుధ వ్యవసాయ విప్లవాన్ని సాకారం చేయడంలో ప్రజాసైన్యం నిర్ణయాత్మక శక్తి అయ్యింది.

విస్తరించింది. గెరిల్లా ఫ్రంట్‌ల సంఖ్య 100కి మించిపోయాయి. పెద్ద గెరిల్లా ఫ్రంటులు 60–100 బారియో (ప్రాథమిక నివాస ప్రదేశం లేదా గ్రామం)లను కవర్ చేయగా, చిన్న, మధ్యస్థాయి ఫ్రంటులు 40–59 బారియోలను కవర్ చేస్తున్నాయి. నూతన ప్రాంతాలలో వేగంగా నూతన గెరిల్లా ఫ్రంటులు అభివృద్ధి చెందుతున్నాయి. లక్షలాది ప్రజలతో కూడిన ప్రజా పునాది దానికి ఉంది. ఇందులో దేశంలో సగానికి సగం పట్టణాలు, నగరాల్లో (1600 పట్టణాలు, నగరాల్లో 800లలో) లక్షలాది మంది ప్రజలు సంఘటితమయ్యారు.

ఎన్‌పిఏ గెరిల్లా ఫ్రంటులలో ప్రజా రాజ్యాధికార అంగాల్ని (పీపుల్స్ కమిటీలు), ప్రజా సంఘాలను, స్థానిక పార్టీ బ్రాంచీలను నిర్మించడం ద్వారా విప్లవ ప్రజాపునాదిని విస్తరిస్తూ సంఘటితం చేస్తోంది. కార్మిక, రైతాంగ, మహిళా, యువజన, సాంస్కృతిక కార్యకర్తల, బాలల సంఘాల క్రియాశీల మద్దతుతోనే ప్రజా రాజ్యాధికార అంగాలు నిర్మాణమై అభివృద్ధి చెందుతున్నాయి. ఈ అంగాల కింద ప్రజా సంఘాల వర్కింగ్ కమిటీలు, విద్య, భూసంస్కరణలు, ఫైనాన్స్, జీవనోపాధి, ఉత్పత్తి, ఆరోగ్యం, రక్షణ, సాంస్కృతిక వ్యవహారాలు, న్యాయ వ్యవహారాలు, అవసరమైన ఇతర విభాగాలు పనిచేస్తున్నాయి. స్థానిక పార్టీ బ్రాంచీలు స్థానిక రాజ్యాధికార అంగాలకు నేతృత్వం వహిస్తున్నాయి. ప్రజల ప్రజాస్వామిక ప్రభుత్వ అంగాల/సంస్థల చేతిలో బలమైన ఆయుధంగా ఎన్‌పిఏ అభివృద్ధి చెందింది.



ప్రజా మిలీషియా ఒక్కో బారియోకూ ఒక దళం నుంచి ఒక ప్లాటూన్‌సైజు వరకూ స్థానిక పోలీసుగా పనిచేయటమే కాక, ప్రభుత్వ సాయుధ బలగాలకు వ్యతిరేకంగా మిలీషియా టీములు నిఘాను, నిర్దిష్టంగా కొన్ని దాడులను నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ బలగాల కదలికలను, కార్యకలాపాలను పరిశీలించడం, రిపోర్టు చేయడం కోసం రాజ్యాధికార అంగాలు, ప్రజా సంఘాలు సమర్థవంతమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నాయి. ప్రజా మిలీషియా, రక్షణ కమిటీలు, ఆత్మరక్షణా యూనిట్లతో సమైక్యమవుతూ విస్తృతంగా గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయి.

పార్టీ, ప్రజాసైన్యం, విప్లవ ప్రజా ఉద్యమాన్ని పెద్దయెత్తున నిర్మాణం చేయటం ఈ దశ ప్రధాన లక్షణంగా ఉంది. విప్లవ ప్రజాపునాది నిరాఘాటంగా విస్తృతమవుతూ మరింత లోతుగా పెంపొందుతోంది. ఈ విషయానికి సంబంధించి, ప్రామాణిక బలగాలుగా ప్రతి గెరిల్లా ఫ్రంటుకూ



'రాజద్రోహులు'గా ముద్ర వేసి, హంతక దళాలతో వీరిని కిడ్నాప్ చేయించి, చిత్రహింసలు పెట్టి హత్య గావించారు. అయితే వీరిని ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ, ఎన్‌పిఏలే చంపాయని నిస్సిగ్గుగా ప్రచారం చేసింది. హత్యకు గురైన కార్యకర్తల సహచరులు, స్నేహితులు, బంధువులు ఈ హత్యలకు సైన్యానిదే బాధ్యత అని సాక్ష్యాలు, ఆధారాలు చూపించినప్పటికీ సైన్యం దుష్ప్రచారం ఆగలేదు. ప్రజలపై, కార్యకర్తలపై తీవ్రతరమవుతున్న శత్రు దాడులకు జవాబుగా, దోపిడి ప్రభుత్వాన్ని కూలదోయటం కోసం పూర్తిస్థాయి ఉద్యమం సాగించాలని, గెరిల్లా చర్యలను తీవ్రతరం చేయాలని, జాతి విముక్తి–ప్రజాస్వామ్యం కోసం అన్ని రూపాల్లో ఉద్యమిస్తూ పురోగమించాలని పార్టీ పిలుపు నిచ్చింది. శత్రు బలగాలు సాగించే మానవహక్కుల ఉల్లంఘనలను గమనించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, మత సంస్థలు, కొన్ని దేశాల ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ, ప్రత్యేక జర్నలిస్టు శక్తులు నిజ నిర్ధారణ క్యాంపెయిన్లను చేపట్టాయి. ఈ దారుణాలకు ఫిలిప్పైన్స్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని నిలదీశాయి.




మిండోరా, తూర్పు విసయాస్, మధ్య లూజాన్ ప్రాంతాలు అత్యంత క్రూరమైన సైనిక అధికారి మేజర్ జనరల్ జోవిటో పల్‌పరన్ సాగించిన ఫాసిస్టు దాడుల కింద నలిగిపోయాయి. అనేక మంది కార్యకర్తలను, ఆందోళనకారులను పట్టుకొని హత్య గావించడం ఒక క్యాంపెయిన్‌లా సాగింది. ఫిలిప్పైన్స్ సైన్యం ఏర్పర్చిన హంతక దళాల దాడుల్లో ఒక వేయికి పైగా నేలకొరిగారు. 'రాజ్యానికి శత్రువులు'గా ముద్రవేయబడిన కార్యకర్తలపై, ప్రజా నాయకులపై, ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించినవారిపై సైతం అక్రమ కేసులు బనాయించారు. చట్టబద్ధ–చట్టవ్యతిరేక, బహిరంగ–అజ్ఞాత, సాయుధ–నిరాయుధ శక్తుల మధ్య తేడాను చూడలేదు. పట్టణాల్లో, రాజధాని మనీలాలో సైతం సైనిక బలగాల పెట్రోలింగ్ సాధారణ దృశ్యమైంది.

వ్యూహాత్మకంగా చూస్తే, ఫిలిప్పైన్స్ సైన్యానికి, ఎన్‌పిఏ బలగాలకు మధ్య సైనిక బలం నిష్పత్తి 10:1 (పదిమంది పోలీసులకు ఒక ఎన్‌పిఏ గెరిల్లా)గా వుంది. కాని, వ్యూహాత్మక ఆత్మరక్షణలో ఉన్న ఎన్‌పిఏ, ఫిలిప్పైన్స్ సైన్యానికి వ్యతిరేకంగా ఎత్తుగడల ఎదురుదాడుల్ని 10:1 (ఒక్కో పోలీసుకు వ్యతిరేకంగా పదిమంది గెరిల్లాలతో) నిష్పత్తితో నిర్వహించగలిగే స్థితిలో ఉంది.

ప్రతి సందర్భంలోనూ ఫిలిప్పైన్స్ సైన్యం తన బలగాలను ఏవో కొన్ని ప్రాంతాలలో మాత్రమే కేంద్రీకరించే పరిస్థితి వుండడంతో, ఎన్‌పిఏ ఎత్తుగడల ఎదురుదాడుల్ని నిర్వహించడంలో చొరవను

పూర్తిగా తన చేతిలోకి తీసుకోగలుగుతోంది. ఎన్‌పిఏ రెయిడ్లు, ఆంబుష్‌లు, విధ్వంస చర్యలు, స్నైపర్ దాడులు, అరెస్టు ఆపరేషన్లతో సహా అనేక రకాల చర్యలు నిర్వహించింది. విశాల ప్రజారాశులు చైతన్యవంతమై మరింత నిర్ణయాత్మకంగా నిరసన ప్రదర్శనలలో, ప్రతిఘటనా పోరాటాల్లో పాల్గొన్నారు.

మునుపెన్నడూ లేనివిధంగా ఎన్‌పిఏ చేసిన దాడుల ఫలితంగా ఫిలిప్పైన్స్ సైన్యం పెద్దదెబ్బలు తిన్నది. సైన్యం, పోలీసుల మనోస్థైర్యం పడిపోయింది. తమ పట్ల అవమానకరంగా వ్యవహరించినందుకు, తిండి సరుకులు, అలవెన్సుల విషయంలో తమను మోసగిస్తున్నందుకు, గుడ్డిగా–ప్రమాదకరమైన గస్తీలకు తమను పంపుతున్నందుకు లేదా లెక్కకు మించిన లోపభూయిష్టమైన ఆపరేషన్లు నిర్వహిస్తున్నందుకు రెగ్యులర్ పోలీసు బలగాలలో తమ అధికారుల పట్ల ఆగ్రహం నెలకొంది.

తరచు ఓటములతో దెబ్బతినిపోవటం, భయాందోళనలు, నిరాశా–నిస్పృహలతో సైనిక అధికారులు, రెగ్యులర్ పోలీసులు ప్రజలపై దాడులు సాగిస్తూ పెద్దఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడడం పరిపాటి అయ్యింది. అట్లాగే, యుద్ధంలో తాము విజయాలు సాధించామని చెప్పుకునేందుకు, లేదా ఎన్‌కౌంటర్లలో పోయాయని చెప్పి ఆయుధాలు–అమ్యునిషన్‌ను అయినకాడికి అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి – వాళ్లు 'ఎన్‌కౌంటర్ కట్టుకథలను' కూడా సృష్టించడం నేర్చుకున్నారు.

అనేక మంది ఎన్‌పిఏ పోరాట యోధుల్ని చంపామని, ఎన్‌పిఏ యూనిట్లను లొంగదీసుకున్నామని, అనేక ఎన్‌పిఏ క్యాంపులను ఆక్రమించుకున్నామని, అనేక గెరిల్లా ఫ్రంటులను ధ్వంసం చేశామని తప్పుడు కథనాలను అల్లి, వాటిని తమ విజయాలుగా చెప్పుకోవటంలో ఫిలిప్పైన్స్ ప్రభుత్వం, మొత్తం సైనిక బలగాల కమాండ్లు ఏమాత్రం సిగ్గు పడడం లేదు. వాస్తవానికి, వాళ్లే అనేక నష్టాలు పొందారు. సాధారణ ప్రజలను లొంగిపోయిన ఎన్‌పిఏ గెరిల్లాలుగా చిత్రిస్తున్నారు. గ్రామాలను ఆక్రమించుకొని ఎన్‌పిఏ క్యాంపులను ఆక్రమించుకున్నట్లుగా ప్రదర్శిస్తున్నారు. నిజానికి, వాళ్లు ఒక్క గెరిల్లా ఫ్రంటును కూడా ధ్వంసం చేయలేదు. గెరిల్లా ఫ్రంట్లలో ఏ ఒక్కటీ చెక్కుచెదరలేదు. ఇవి మరిన్ని గెరిల్లా ఫ్రంటుల నిర్మాణానికి పునాదులు వేస్తున్నాయి. దేశంలోని 7,100 దీవులలో గల మొత్తం 170 జిల్లాలన్నిటినీ కలుపుతూ వీటి నిర్మాణం సాగుతోంది.

2010 మధ్య కల్లా ఎన్‌పిఏను ధ్వంసం లేదా విచ్ఛిన్నం చేస్తామని అర్రోయో ప్రభుత్వం, సైన్యం పదే పదే ప్రగల్భాలు పలికాయి. పెద్దయెత్తున బలగాలను మోహరించి పట్టణ ప్రాంతాల్లో స్కూళ్లలో, చర్చిలలో, పట్టణ బస్తీలలో చెక్‌పోస్టులను ఏర్పర్చటం ద్వారా, కార్మికుల్ని, పట్టణ పేద ప్రజానీకాన్ని, మహిళల్ని బెదిరించేందుకు, పట్టణ ప్రాంతాల్లో జాతీయ ప్రజాస్వామిక ఉద్యమాన్ని అణచివేసేందుకు పెద్దఎత్తున నిరర్ధకమైన ఆపరేషన్లు నిర్వహించటం ద్వారా ప్రభుత్వ రెండవ



దాడి 'ఒప్లాన్ బంటే లాయ–2' మరింతగా అభాసుపాలైంది. అనుకున్న దానికంటే 6 నెలలకు ముందే అంటే, 2010 జూన్ నాటికే, సాయుధ విప్లవాన్ని, ప్రజా ఉద్యమాలను అణచడంలో అర్రోయో ప్రభుత్వం విఫలమైందని ఫిలిప్పైన్స్ సైన్యం చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ విక్టర్ ఇబ్రాడో స్వయంగా అంగీకరించాల్సి వచ్చింది.

ఈ విధంగా దోపిడి పాలకవర్గాలు చేపట్టిన విప్లవ ప్రతీఘాతుక దాడి క్యాంపెయిన్‌ను ఓడించడానికి ప్రజాయుద్ధ వ్యూహాత్మక ఆత్మరక్షణా స్థితిలో భాగంగా ఎత్తుగడల ఎదురుదాడులు సాగించటం ద్వారా, ఎన్.పి.ఏ.తో పాటు ప్రజలను విస్తృతంగా కదిలించి ఈ క్యాంపెయిన్లను ఓడించడం ద్వారా ఫిలిప్పైన్స్‌లో అతిపెద్ద విప్లవకర సైన్యంగా ఎన్‌పిఏ మునుపెన్నటి కంటే అన్ని రంగాల్లో బలోపేతమయ్యింది. అది అనేక సమరాల్లో రాటుదేలింది. ప్రస్తుతం తక్కువ కాలపరిమితుల్లోనే జరపగల ఎత్తుగడల ఎదురుదాడుల ద్వారా దేశవ్యాప్తంగా శత్రువుపై బలమైన దెబ్బలు తీయగలిగే శక్తి దానికి వుంది. శత్రువుతో పోరాటంలో, విప్లవ ప్రచారం చేయటంలో, ప్రజల జాతీయ, ప్రజాస్వామిక హక్కుల కోసం సాగించే కాంపెయిన్లలో ప్రజలను సమీకరించటం – సంఘటితం చేయడంలో పేరు సంపాదించుకుంది. సాయుధ విప్లవోద్యమంలో రైతాంగం, ఇతర ప్రజానీకపు భాగస్వామ్యాన్ని, మద్దతును సాధించటంలో అది విజయం సాధించింది. ఎన్‌పిఏకు అదనపు శక్తిగా, లోటు భర్తీ చేసే వనరుగా, మద్దతుగా పదుల వేల ప్రజా మిలీషియా బలగాలు



స్థానిక పోలీసు బలగాలుగా పనిచేస్తుండగా, శారీరకంగా దృఢంగా ఉండే వందల వేల స్త్రీ, పురుషులు వివిధ ప్రజా సంఘాలలో క్రియాశీల పాత్ర నిర్వహిస్తున్నారు. సబ్–రీజనల్, ప్రొవిన్షియల్ స్థాయిలోనూ లేదా మూడు నుంచి ఐదు గెరిల్లా ఫ్రంటులు ఉన్న ప్రాంతాలలోనూ (సబ్–రీజినల్, ఫ్రంటు) స్థానిక బలగాల నుంచి మిలీషియా, బారియో ఆత్మరక్షణ కోర్‌ల వరకూ, అలాగే పట్టణ కేంద్రాలలో స్పెషల్ ఆపరేషన్ల కోసం పార్టిజాన్ లేదా స్పారో యూనిట్లకు సంబంధించిన పూర్తి స్థాయి కమాండ్ వ్యవస్థ ఎన్‌పిఏలో అభివృద్ధి అవుతోంది.

విజయవంతంగా నిర్వహించిన ఎత్తుగడల ఎదురుదాడుల ఫలితంగా శత్రు బలగాల నుంచి హస్తగతం చేసుకున్న ఆయుధాల సంఖ్య 33 శాతానికి పెరిగింది. ఎన్‌పిఏ కార్యకలాపాలు సాగించి దేశంలో ఉన్న 70 ప్రావిన్స్‌లలో వేలాది బారియోలకు, అనేక వందల పట్టణాలు, నగరాలకు